సంపుటము XV
నెం. 1

17 ఆగష్టు, 1991
శనివారము,
(శక.సం. 1913),
శ్రావణ - 26)

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

అధికార నివేదిక

విషయసూచిక

పేజీ నెం.

1. సభా కార్యక్రమాలు

2. తీర్మానము:
ప్రతిపక్ష సభ్యుల సస్పెన్షను గురించి .. 2

3. సంతాప ప్రతిపాదనలు:
(1) భారతదేశపు మాజీ ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ .. 10
మృతిపట్ల సంతాపము.

(2) ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభ్యుడు .. 32
శ్రీ ఎస్. చెన్నారెడ్డి మృతిపట్ల సంతాపము.

(3) ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభ్యుడు .. 32
శ్రీ బి. శేఖర్ రెడ్డి మృతిపట్ల సంతాపము.

(4) ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీసభ్యుడు .. 33
శ్రీ ఐ. లింగయ్య మృతిపట్ల సంతాపము.

(5) ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యుడు .. 33
శ్రీ పి. రంగారెడ్డి మృతిపట్ల సంతాపము.

(6) ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీసభ్యుడు .. 34
శ్రీ వి.వి.కె.డి. సత్యనారాయణ రాజు
మృతిపట్ల సంతాపము.

(తరువాయి 3వ కవరులో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరు గారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది, 1991.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధానాధికారులు

సభాపతి	:	.. .. ..
ఉపసభాపతి	:	శ్రీ ఏ. ధర్మారావు
అధ్యక్షుల పేర్ల పట్టిక	:	శ్రీ కె. ప్రభాకరరావు
	:	శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి
	:	శ్రీ డి. శ్రీపాదరావు
	:	శ్రీమతి కె. ప్రతిభాభారతి
	:	శ్రీ పి. రామయ్య
	:	డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి
కార్యదర్శి	:	శ్రీ ఎ.వి.జి. కృష్ణమూర్తి
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ పి. సత్యనారాయణ శాస్త్రి
	:	శ్రీమతి ఎస్.జి. సుమిత్రాబాయి
ఉప కార్యదర్శులు	:	శ్రీ ఏ. పద్మనాభన్
	:	శ్రీమతి ఎం.వి.ఎస్. జయలక్ష్మి
	:	శ్రీ బి.వి. రామారావు
సహాయ కార్యదర్శులు	:	శ్రీ జి. రంగారెడ్డి
	:	శ్రీ కె. శౌరిరెడ్డి
	:	శ్రీ ఏ. సత్యనారాయణ మూర్తి
	:	శ్రీ డి. సుబ్రహ్మణ్యం
	:	శ్రీ ఏ.డి. భాస్కరరెడ్డి
	:	శ్రీ బి. శ్రీనివాసులు
	:	శ్రీ టి.ఎస్. రామచంద్రరావు
	:	శ్రీ ఏ. వెంకట్రావు
	:	శ్రీ ఎస్. స్నేలాస్
	:	శ్రీ వై. వెంకటేశ్వరరావు
చీఫ్ రిపోర్టరు	:	శ్రీ ఎం.హెచ్. కేశవరావు

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(ఐదవ సమావేశము మొదటి రోజు)

శనివారము, 17 ఆగస్టు, 1991

(సభ ఉదయం 11·00 గంటకు సమావేశమైనది)

(ఉప సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)·

సభా కార్యక్రమము

(బెల్ మ్రోగుతుండగా తెలుగుదేశం పార్టీ సభ్యులు 'ధర్మారావు డౌన్ డౌన్', 'ధర్మారావు రిజైన్, రిజైన్' అంటూ నినాదాలు ప్రారంభించారు· అదే సమయంలో అధికార పక్షంనుండి "ధర్మారావు జిందాబాద్" అనే నినాదాలు చేశారు)

(ఉపసభాపతి అధ్యక్ష స్థానములు ఆక్రమించగానే టి·డి పి· సభ్యులు మూకుమ్మడిగా స్పీకర్ పోడియం వైపుకు దూసుకుని వెళ్ళారు)

(అధ్యక్షుని ఛైర్ చుట్టూచేరి 'ధర్మారావు రిజైన్, రిజైన్' 'ధర్మారావు డౌన్ డౌన్' 'చుండూరు సంఘటనకు బాధ్యుడైన ధర్మారావు రిజైన్, రిజైన్' అనే నినాదాలుచేస్తూ ఉండగా అదే సమయంలో "అధికార పక్షంనుండి తెలుగుదేశం హయాంలో జరిగిన కారంచేడు, నీరుకొండ , పదిరికుప్పం మాట ఏమిటని" అన్నారు·)

('దళితుల హత్యాకాండకు బాధ్యులయిన ధర్మారావు రిజైన్, రిజైన్, ధర్మారావు షేమ్, షేమ్ అనే నినాదాలు' టి·డి·పి· వారు బిగ్గరగా చేస్తూ అధ్యక్షుని టేబుల్ పైనవున్న మైకును విరగొట్టడం, అక్కడున్న ఎజెండా పేపర్లను చించి వెల్‌లో పడవేయడం చేశారు)

("చుండూరు కాంగ్రెస్-ఐ గుండాలను శిక్షించాలి" "ధర్మారావు రిజైన్, రిజైన్" అనే నినాదాలు టి·డి·పి· సభ్యులనుండి మారుమ్రోగుతుండగా····)

Mr. Deputy Speaker:- I appeal to all the members to occupy their chairs. I appeal to all the members to maintain calm...

(తిరిగి అవే నినాదాలు కొనసాగుతూ వున్నాయి)

Mr. Deputy Speaker:- The House is adjourned for 10 minutes.

(The House then adjourned at 11.18 A.M.)

(సభ తిరిగి మధ్యాహ్నం 2 00 గంటలకు సమావేశమైనది·)

(ఉప సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు)

17 ఆగస్టు, 1991

తీర్మానము

ప్రతిపక్ష సభ్యుల నినాదాలను గురించి

'Again all the T.D.P. Members went to the Podium and raised the following slogans:

"Dharmarao Resign, resign"
"Dharmarao Down, down"

"మండూరు కాంగ్రెస్(ఐ) హంతకులను శిక్షించాలి,"
"మండూరు కాంగ్రెస్(ఐ) గూండాలు నశించాలి,"
"మండూరు కాంగ్రెస్(ఐ) గూండాలను శిక్షించాలి.")

Mr. Deputy Speaker:- I appeal to all the Members kindly to resume their seats. I appeal to all the Members to maintain order since you are behaving in an disorderly manner. I want you to vacate the House. I want you to get out of the House. Those who have joined around the podium should vacate the House. Those who are creating disorder should vacate. Since you are behaving in a disorderly manner I am naming you. I name the following Members:

1. Sri Nerella Anjaneyulu
2. Sri Kolla Appala Naidu
3. Sri R.I.D.P. Appalanarasimha Raju
4. Sri G. Appala Suryanarayana
5. Smt. P. Arunamma
6. Sri P. Ashok Gajapathi Raju
7. Sri P. Chalapathi Rao
8. Sri N. Chandrababu Naidu
9. Sri A. Chandrasekhar
10. Sri K. Chandrasekhara Rao
11. Sri M. Damodar Reddy
12. Sri D.B. Dukku
13. Sri K. Gangadhar
14. Sri N. Gopala Rao
15. Sri P. Indra Reddy
16. Sri B. Janardhan
17. Smt. K Jayamma
18. Sri T. Jayaprakash
19. Sri K. Kala Venkata Rao
20. Sri P. Kanaka Sundara Rao
21. Sri Y. Krishnamurthy
22. Sri A. Madhava Reddy
23. Sri K. Mohan Rao
24. Sri B.V. Mohan Reddy
25. Sri G. Muddu Krishnama Naidu
26. Sri Mutyam Reddy
27. Sri K. Nooka Raju
28. Sri V. Peda Rattaiah

29. Sri T. Penchalaiah
30. Smt. K. Pratibha Bharathi
31. Sri M. Raghuma Reddy
32. Sri Nimma Raja Reddy
33. Sri K. Ramachandra Raju
34. Sri Ch. Ramachandra Rao
35. Sri K. Ramakant
36. Sri N. Ramakrishna Rao
37. Sri N.K. Ramakrishna Reddy
38. Sri Y. Ramakrishnudu
39. Sri Reddy Satyanarayana
40. Smt. T. Saraswathamma
41. Sri B. Satyanarayana Murthy
42. Sri S. Satyanarayana Rao
43. Smt. E. Sitaramamma
44. Dr. K. Siva Prasada Rao
45. Sri N. Sivarama Krishna Prasad
46. Sri D. Sivarama Raju
47. Sri K. Subba Rayudu
48. Sri K. Subba Reddy
49. Sri M. Venkateswara Rao
50. Dr. S. Venugopala Chari
51. Sri K. Vidyadhara Rao
52. Sri K. Vivekananda
53. Sri N. Yethiraja Rao
54. Sri Kunja Bojji
55. Sri N. Raghava Reddy
56. Sri D. Rajagopal
57. Sri P. Ramaiah
58. Sri K. Ramulu
59. Sri B. Venkateswara Rao
60. Sri N.V. Krishnaiah

All the Members who are named may kindly vacate the House. I request the Chief Minister to move the Resolution to suspend all the Members named from the House.

Chief Minister (Sri N. Janardhana Reddi):- I beg to move:

"That under the Rule 300(1) of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly all the Members named by the Chair may be suspended from the House for one week from to-day"

Mr. Deputy Speaker:- Motion moved.

The question is:

"That under the Rule 300(1) of the Rules of Procedure and conduct of Business in the Andhra Pradesh Legislative Assembly the following Members may be suspended for a week from today:

1. Sri Nereila Anjaneyulu
2. Sri Kolla Appala Naidu
3. Sri R.S.D.P. Appalanarasimha Raju
4. Sri G. Appala Suryanarayana
5. Smt. P. Arunamma
6. Sri P. Ashok Gajapathi Raju

7. Sri P. Chalapathi Rao
8. Sri N. Chandrababu Naidu
9. Sri A. Chandrasekhar
10. Sri K. Chandrasekhara Rao
11. Sri M. Damodar Reddy
12. Sri L.B. Dukku
13. Sri K. Gangadhar
14. Sri N. Gopala Rao
15. Sri P. Indra Reddy
16. Sri B. Janardhan
17. Smt. K. Jayamma
18. Sri T. Jayaprakash
19. Sri K. Kala Venkata Rao
20. Sri P. Kanaka Sundara Rao
21. Sri Y. Krishnamurthy
22. Sri A. Madhava Reddy
23. Sri K. Mohan Rao
24. Sri B.V. Mohan Reddy
25. Sri G. Muadu Krishnama Naidu
26. Sri Mutyam Reddy
27. Sri K. Nooka Raju
28. Sri M. Peda Rattaiah
29. Sri T. Penchalaiah
30. Smt. K. Prathiba Bharathi
31. Sri M. Raghuma Reddy
32. Sri Nimma Raja Reddy
33. Sri K. Ramachandra Raju
34. Sri Ch. Ramachandra Rao
35. Sri K. Ramakant
36. Sri N. Ramakrishna Rao
37. Sri N.K. Ramakrishna Reddy
38. Sri Y. Ramakrishnudu
39. Sri Reddy Satyanarayana
40. Smt. T. Saraswathamma
41. Sri B. Satyanarayana Murthy
42. Sri S. Satyanarayana Rao
43. Smt. E. Sitaramamma
44. Dr. K. Siva Prasada Rao
45. Sri N. Sivarama Krishna Prasad
46. Sri D. Sivarama Raju
47. Sri K. Subba Rayudu
48. Sri K. Subba Reddy
49. Sri M. Venkateswara Rao
50. Dr. S. Venugopala Chari
51. Sri K. Vidyadhara Rao
52. Sri K. Vivekananda
53. Sri N. Yethiraja Rao
54. Sri Kunja Bojji
55. Sri N. Raghava Reddy
56. Sri D. Rajagopal
57. Sri P. Ramaiah
58. Sri K. Ramulu
59. Sri B. Venkateswara Rao
60. Sri N.V. Krishnaiah

The motion was adopted.

(Pause)

As they have not vacated I 'call upon the marshals to vacate them'

స్థానము: ప్రతిపక్ష సభ్యుల
స్పన్సను గురించి.

(When they are being shifted from the House by the arshals they went on raising the slogans -- "Dharma Rao .. esign, resign", Dharma Rao ... Down, down...)

Mr. Deputy Speaker:- I would announce that the photo-raphers should not take the photos within the premises of he House or within the precincts of the House. If photos are aken the photos should not be published. It is only on eremonial occasions they are permitted to take.

Sri P. Nageswara Rao (Khammam):- Sir, I want to make a ubmission. Fortunately or unfortunately the Chair's name is ragged into the ghastly incident and I have suggested a ethod which is not acceptable to the ruling party. But nfortunately some incident took place in this House and our arty is making a walk out from this House.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి):- అధ్యక్షా, గతించిన నాయకులకు 2.1(
వాళ్ళు అర్పించే సందర్భంగా ఈనాడు సభలో కొంతమంది సభ్యులను మీరు సస్పెండు మ.
సేటటువంటి పరిస్థితులకు దారి తీయడం పట్ల మా పార్టీ చాలా విచారాన్ని ప్రకటిస్తున్నది.
ప్రకరు స్థానంలో వ్యక్తి ఎవరు ఉన్నప్పటికీ మైట మా పార్టీ అభిప్రాయాన్ని నిన్న
ముఖ్యమంత్రిగారి సమావేశంలో మేము స్పష్టంగా చెప్పాము. వారిని ప్రత్యామ్నాయ
ర్యలు తీసుకోవాలని మేము కోరడం జరిగింది. శ్రీ ధర్మారావుగారు అయినా ఇంకొకరు
యినా శాసనసభకు వచ్చి ఆ స్థానాన్ని అక్రమించినప్పుడు అది స్వీకరు స్థానంగా
గావిస్తాము కనుక ఈవేళ జరిగినటువంటి ఈ సంఘటనలపట్ల మేము తీవ్రమైన నిరసన
తియజేస్తున్నాము. అంతేగాకుండా అభిశంసన తీర్మానం లేకుండా శాసనసభలో ఈవిధంగా
పీదగ్గరకు రావడం, మైకులు విరగ్గొట్టడం, కాగితాలు చింపడాన్ని కూడా మేము
తీవ్రంగా ఖండిస్తున్నాము. ఈ శాసనసభవల్ల ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఎటువంటి సహాయం
కాబోదని, ప్రజాస్వామ్యం ఒక బూటకమని, దానికి నిరసనగా దాదాపుగా అన్ని జిల్లాలలో
ఉద్యమాలు వస్తున్నటువంటి సందర్భాలు ఉన్నాయి. అందుచేత ఈనాడు తెలుగుదేశం పార్టీయే
కాదు. కాంగ్రెస్‌పార్టీయే కాదు, అన్ని పార్టీలు కలసికట్టుగా ఉండి ప్రజాస్వామ్యం మీద
నమ్మకం పెంచవలసిన అవసరం మనమీద ఉంది. ఈనాడు ప్రజాస్వామ్యంద్వారానే సమస్యలు
పరిష్కారం అవుతాయనేటటువంటి సందేశాన్ని మనం ఈ శాసనసభనుంచి ఇవ్వవలసిన అవసరం
ఉంది. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలని అంటే ముఖ్యంగా
ముఖ్యమంత్రిగారు కోడ్ ఆఫ్ కాండక్టును – ప్రవర్తనా నియమావళిని రూపొందించవలసిన
అవసరం ఉంది. మన రాజ్యాంగంలో మనయొక్క ప్రవర్తన, ఇవన్నీ డిఫైన్ కాలేదు. కనుక
ప్రతిపార్టీ ఈనాడు ప్రవర్తనానియమావళిని రూపొందించుకోవాలి. దానికి ముఖ్యమంత్రిగారు
చొరవ తీసుకొని ప్రవర్తనా నియమావళిని రూపొందిస్తే ఇటువంటి పరిస్థితులు పునరావృతం
కావని మనవిచేస్తున్నాను. నిన్న ముఖ్యమంత్రిగారు ఏర్పాటు చేసిన సమావేశంలో నేను
రెండు అంశాల గురించి చెప్పడం జరిగింది. నేను మళ్ళీ అది సభలో చెప్పదలచుకోలేదు. ఆ
రెండు అంశాలు చెప్పినా ముఖ్యమంత్రిగారు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోలేదు. అటు
సభానాయకుడు, ఇటు ప్రతిపక్ష నాయకుడు – వీరిద్దరి ప్రవర్తనకు నిరసనగా మా పార్టీ
సభ్యులం వాకౌట్ చేస్తున్నాము.

(భారతీయ జనతాపార్టీకిచెందిన గౌ సభ్యులు సభనుంచి వాకవుట్ చేసిరి)

2·20 మ· **శ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్:**— జనాబ్ డిప్టీ స్పీకర్ సాహిబ్. యహ బడీ అఫ్సోస్ కీ బాత్ హై కి హిందుస్తాన్ ఆజాద్ హోకర్ 44 సాల్ కా అర్సా హో చుకా- ఆజ్ హిందుస్తాన్ మేం హరిజన్ ఔర్ ముస్లిమ్ యా ఔర్ పాలిటిక్స్ (power politics) సే మతాసిర్ హో రహే హైం. మైం యహ్ చాహ్‌తా హూం కి హరిజన్ ఔర్ ముస్లిమోం కే సాథ్ ఇన్‌సాఫ్ కియా జాయే. హమేషా కీ తరహ్ ఇలెక్షన్ మేం హర్ పార్టీ సిర్ఫ్ అప్‌నే మేనిఫెస్టో మేం హరిజనోం ఔర్ ముస్లిమోం కో వాదే దేతే రహే. చిన్నార్ మేం జో వాకిఆ హువా ఉస్ పర్ ఫ్లోర్ మీటింగ్ మేం చీఫ్ మినిస్టర్ కో యహ్ కహా కి కోయీ మస్తఖిల్ హల్ నికాలా జాయే. జబ్ ఇక్తిదార్ కీ జరూరత్ హోతీ హై తో హరిజనోం ఔర్ ముస్లిమోం కో ఇస్తేమాల్ కియా జాతా హై. ఆజ్ జిస్ అందాజ్ మేం మౌజూదా చీఫ్ మినిస్టర్ అప్‌నీ జాత్ కా దిల్ (deal) కర్‌నే కీ కోషిష్ కర్ రహే హైం - ఉన్‌హోంనే హరిజనోం కో ఎక్‌స్‌గ్రేషియా దేనే కా ఎలాన్ కియా- హర్ మరనే వాలే హరిజన్ కో ఎక్ లాఖ్ రూపియా ఎక్‌స్‌గ్రేషియా దేనే కా ఎలాన్ కియా హై- ఎక్ హరిజన్ కీ జిందగీ కీమత్ సిర్ఫ్ ఎక్ లాఖ్ రూపియా హోతీ హై- ఆజ్ జో అసెంబ్లీ మేం నాఖుష్‌గవార్ వాకిఆ హువా జో ఎమ్ ఎల్ ఏస్ కో డ్రీమ్ పాస్ జాకర్ గడ్‌బడ్ కర్‌తే హైం హమ్ ఉస్‌మేం మౌజూద్ నహీం థే- హరిజనోం కే తాల్లుఖ్ సే మేం ఔర్ హమారీ పార్టీ వాక్ ఔట్ కర్‌తీ హై.

(మిస్టర్ మహమ్మద్ అమానుల్లా ఖాన్ ఎమ్ ఎల్ ఏ లీడర్ ఆఫ్ ది ఆపోజిషన్ అండ్ ఆయన సహచర ఎమ్ ఎల్ ఏస్ వాక్ ఔట్ చేశారు)

శ్రీ ఎమ్· ఓంకార్ (నరసంపేట):— అధ్యక్షా, చాలా దురదృష్టకరమైనటువంటి సందర్భం· సంఘటనలు కూడా· చుండూరులో జరిగినటువంటి సంఘటన యావత్ మానవాళి తల దించుకునేటటువంటి దురదృష్టకరమైనటువంటిది· ఇది ఒక కుల ఘీలింగుతో, దళితులను అణచే అగ్రవర్ణ అహంకారభావంతో చేయబడినటువంటి దాడి అని దానిని నిశితంగా ఖండిస్తున్నాము· కులాలు, మతాలు నిర్మూలింపబడేవి కావు· తొలగించబడేవి కావు, మానవజాతి ఉన్నంతవరకు అవి ఉండేటటువంటివి· కనుక అన్ని కులాలమధ్య, అన్ని మతాలమధ్య, సామరస్యంకోసం కృషి చేయవలసినటువంటి అత్యంత కీలకమైన సమస్య, సందర్భంకూడా· మా మిత్రులు లక్ష్యాన్ని తప్పి గురి పెట్టారు· అసలు చుండూరు సంఘటనకు బాధ్యత వహించవలసింది ఈ ప్రభుత్వం· ఒకవిధంగా చెప్పాలంటే పోలీస్‌వారీ గ్రూప్ నక్సలైట్స్‌యొక్క కార్యకలాపాలు అణచడంలో విఫలం చెందారు, శాంతిభద్రతలు కాపాడడంలో విఫలం చెందారు· కుల సామరస్యాన్ని రక్షించడంలో విఫలం చెందారు· చివరకు మీ పోలీసు డిపార్ట్‌మెంటు నక్సలైట్స్‌తో అక్కడ దెబ్బ తింటున్నది, మరొక వైపున అగ్రవర్ణ దురహంకారులకు బలాన్ని ఇచ్చి చుండూరులో ఈరకమైన పని చేశారు· వాస్తవం చెప్పాలంటే ఈ ప్రభుత్వం తొలగిపోవాలి, ఈ ప్రభుత్వం రాజీనామా ఇవ్వాలి· కాని విచారకరమైన విషయం ఏమిటంటే అక్కడ దెబ్బతీయకుండా డెప్యూటీ స్పీకరుగా ఉన్న మిమ్ములను ఇందులోకి ఈడ్వడం జరిగింది· మాపార్టీ కార్యకర్తలు ఇచ్చిన సమాచారం ప్రకారంగా మీకు ఇందులో ఎటువంటి స్థానం లేదని మేము నిర్ధారణ చేసుకున్నాము· స్పష్టంగా గత 7 సంవత్సరాలునుంచి శాసనసభలో మీతో ఉన్నటువంటి పరిచయాన్నిబట్టి మీ వ్యక్తిగత స్వభావం కూడా అందుకు విరుద్ధమైనది అని కూడా నాకు పూర్తి విశ్వాసం ఉంది· అంతేకాదు శాసనసభలో డెప్యూటీ స్పీకరుగా ఎవరో నామినేట్ చేస్తే వచ్చినవారు కాదు· ఎన్నుకోబడినవారు· ఎన్నుకోబడిన ఒక ప్రతినిధిని తన బాధ్యతలు నిర్వర్తించకుండా కాపాలని అనడానికి వేరే పద్ధతులు ఉన్నాయి· ఆ పద్ధతి ఏమిటంటే మీమీద అభిశంసన

తీర్మానము: ప్రతిపక్ష సభ్యుల సస్పెన్షను గురించి

17 ఆగస్టు, 1991

తీర్మానం లేకపోతే అవిశ్వాస తీర్మానమూ లేకుండా వచ్చి చేస్తే అది ఒకరకంగా ఉండేది. అలాగాకుండా ఇప్పుడు జరిగినటువంటి సంఘటన – అవి ఏవిధంగాను బలపరచ తగినటువంటివి కాదు. అవి ఏవిధంగాను అభిలషణీయమైనటువంటిది కూడా కాదు. అందుకోసం మేము ఆ సంఘటనలపట్ల ఏవిధమైన సానుభూతిని ప్రకటించకపోగా చాలా హానికరమైనవి అని కూడా ఖండిస్తున్నాము. పోవేయం ముందుకు రావడం కాని మైకులు విరగగొట్టడం కాని పైగా సంతాప తీర్మానాలు ఆమోదించేముందు ఇటువంటి సంఘటనలు జరగడం చాలా దురదృష్టకరం. చుండూరు సంఘటన చర్చకు వచ్చినపుడు ఇంకా చాలా విషయాలు మాట్లాడతాము. అయితే ఈ రోజున చుండూరు బాధితులకు సానుభూతిగా రాష్ట్రవ్యాపితంగా నలుమూలలనుంచి అనేకమంది వచ్చి ప్రదర్శనలు జరిపారు. అనేకమంది తమ సానుభూతిని తెలిపారు. నేను ఆ బాధితులకు సానుభూతిగాను మరియు అన్ని కులాల మధ్య సామరస్యం ఉండాలనేటువంటి అంశంమీద నేను వాకౌట్ చేయదలచుకున్నాను. వీరికి, వారికి వ్యతిరేకమైనదికాదు. చుండూరు బాధితులకు సానుభూతిగా మాత్రమే. అదేవిధంగా సర్వకులాల మధ్య సామరస్యం నెలకొనడానికి అనుకూలంగా నేను వాకౌట్ చేస్తున్నాను. మరల రెండవ కార్యక్రమం ప్రారంభం అయ్యేటప్పటికి వస్తాను.

(శ్రీ ఎమ్. ఓంకార్ సభనుండి వాకవుట్ చేసిరి).

శ్రీ ఎమ్. నర్సింహులు (ఆలేరు):– అధ్యక్షా, ఏదో రాజకీయ ఎత్తుగడల కోసం చేసేటటువంటిది కాదు. ఎవరి రాజీనామా వల్లనో హరిజనులకు ఒరిగేది కూడా ఏమీ లేదు. శ్రీ ఎన్.టి. రామారావుగారి కాలంలో కూడా ఎన్నో హత్యలు, మానభంగాలు జరిగాయి. అయినా ఆనాడు వారు రాజీనామా చెయ్యలేదు. ఈనాడు ముఖ్యమంత్రిగా శ్రీ జనార్ధనరెడ్డి గారు ఉన్నారు, వారుకూడా రాజీనామా చెయ్యలేదు. విషయం అది కాదు ఇక్కడ ఇటువంటి సంఘటనలు ఇంకా ఎంతకాలం కొనసాగుతాయి అన్నదే ఇక్కడ ప్రశ్న. 1981 నుంచి ప్రారంభమై అనేకచోట్ల ఈ సంఘటనలు జరుగుతున్నాయి. ఒకరిని కాదు, ఇద్దరిని కాదు 20 మందిని కూరగాయలను నరికినట్లుగా నరికి కాళ్ళు, చేతులు, మొండెం, సర్వాంగాలు నరికి బస్తాలలో కుట్టి డ్రెయిన్‌లో పడవేస్తే 27 గంటల తరువాత ప్రభుత్వం దృష్టికి వచ్చిందంటే మాలాంటి హరిజనుల పరిస్థితి ఎలాగుందో మీరు చూడండి. దానికోసం బాధ పడుతున్నాము. మాకు రాజకీయాలు లేకున్నా అభ్యంతరం లేదని చెబుతున్నాను. (విలపించిరి) దానిని ఎవరూ మరొక రకంగా భావించడానికి వీలులేదు. రిజర్వేషనుమీద డాక్టరు అంబేద్కర్, ఎంతోమంది పెద్దలు ఇచ్చినటువంటి భిక్షవల్ల మేము ఇక్కడ కూర్చొని ఉంటే కూర్చోవచ్చు కాని ఈవేళ నాస్థాయి ఏమిటంటే నేను క్రింద కూర్చోవలసిన అవసరం ఉంది తప్ప ఈ బెంచ్‌మీద కూర్చునే అర్హత నాకు లేదని అన్పిస్తున్నందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. శ్రీ ఎన్.టి. రామారావుగారు ఓట్లకోసం చేసుకొంటున్నటువంటి ఎత్తుగడలకు లొంగవలసిన అవసరం లేదు కాని ఈ వ్యవస్థను మార్చడానికి శ్రీ జనార్ధనరెడ్డిగారు కనుక ముందుకు వస్తే మేము ఎంతో సంతోషిస్తాము. ఈ ప్రపంచం కూడా ఎంతో సంతోషిస్తుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. దానికోసం మేము బాధ పడుతున్నాము. మీ పార్శ్వపరంగా ఇక్కడ కూర్చున్న ప్రతివ్యక్తి బాధ పడుతున్నాడు. మేము దానికి ఎంతో సంతోషిస్తున్నాము కాని మీరు తీసుకునే మెజర్సు ఏమిటి? దానికి

కావలసిన పరిస్థితులు ఏవిధంగా సఫలీకృతం చేస్తున్నారో అర్థం చేసుకోవాలి. వ్యవస్థ మార్పుకు కావలసినటువంటి మెజర్సు ఏమి తీసుకోబోతున్నారు? మా ఆలోచనలను – ఇంత మంది చదువుకున్న తరువాత రిజర్వేషనుమీద ఈ స్థాయిలో కూర్చోవడానికి మాకు అర్హత కల్పించకపోతే ఈ శాసనసభ ఉన్నంతకాలం నేను క్రిందనే కూర్చుంటాను శ్రీ జనార్థనరెడ్డి గారి ప్రక్కన. ఎందుకంటే నా స్థాయి అదే అయినప్పుడు నాకు స్థలం ఏదో మాపించండి. ఇక్కడ కూడా అంటరానితనం ఉండాలని అనుకుంటే నేను తప్పకుండా క్రిందే కూర్చుంటాను అని కూడా మనవి చేస్తున్నాను. ఎవరిని కించపరచే అవసరం మాకు లేదు. ఏ హరిజనుగ్ కూడా లేదు. ఆనాడు శ్రీ ఎన్.టి. రామారావుగారు అక్కడికి పోతే దళితులు కాలుకూడ క్రింద పెట్టనీయ లేదు. వారిని కూడా తరిమి మీకు అర్హత లేదు. పొమ్మని అన్నారు తప్ప మరొకరకంగా కాదని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను. ఈనాడు
30 శ్రీ ఎన్.టి రామారావుగారు పార్టీ పదవి నుంచి తప్పుకుంటారా? విరమించుకుంటారా?
1. రాజకీయాలనుంచి విరమించుకుంటారా? ఈ రాజకీయాలలో ఒకరి మీద మరొకరు బురద వల్లుకోవడమే తప్ప, మేము పదవిలోకి రావాలనే తప్ప – ఈ రకమైన ఆలోచనలే తప్ప శాశ్వతంగా వారికి సాంఘిక న్యాయం కలిగించాలని, అందుకోసము పోరాటము సాగించాలనే ఆలోచన లేనందుకు నేను ఎంతగానో సిగ్గుపడుతున్నాను. బాధపడుతున్నాను. హరిజనుడిగా నా ఆవేదన తెలియచేస్తున్నాను. నేను కోరేది ఏమిటంటే వారికి సాంఘికంగా న్యాయం జరిగేందుకు సాంఘికంగా తీసుకోవలసిన చర్యల విషయంలో మా దగ్గర కొన్ని ఆలోచనలు ఉన్నాయి. ఆ ఆలోచనలు ఏమిటంటే మీరు స్పెషల్ కోర్టులు పెడతామంటున్నారు. మీరు ఎన్ని రోజులలో కేసులు నిర్ధారిస్తారో అనే విషయం చెప్పాలి. యిదివరలో ఏకోర్టు ఎవరి కేసులు పరిష్కారం చేయలేదు. కారంచేడులో జరిగినటువటి మానభంగాల విషయంలో వారి మానాలలో కత్తులు గుచ్చిన పరిస్థితులు ఉన్నాయి. ఆ మేరకు పదిరికుప్పం విషయంలోను, నీరుకొండ విషయంలోను, నీరుకొండ విషయంలో జరిగినా ఏమి కేసులు తేలలేదు. మీకు గాని ప్రభుత్వపరంగా చిత్తశుద్ధి ఉంటే తప్ప న్యాయం జరగడానికి పరిస్థితులు లేవు. వారికి మానసిక శిక్షలు వేయాలి. ఈ తరము వారికి కాకపోయినా వచ్చేతరము వారైనా బాగుపడతారు. నిందితులను రాష్ట్రమునుంచి బహిష్కరించాలి. ఈ విధముగా జరిగినట్లయితే రాష్ట్రము అదర్శవంతము కాగలుగుతుంది. దీంతో పోలీసు వారు కుమ్మక్కు అయినారు. మమ్మల్ని చంపుతున్నారు పోలీసులను పంపించండి అని చెబితే పంపుతాము అటు చూడండి అని చెప్పడము జరిగింది. కుమ్మక్కు అయినవారిని అరెస్టు చేయాలని కోరుతున్నాను. సెక్షను 302 క్రింద బుక్ చేయమని కోరుతున్నాను. ఈనాడు ఉన్నటువంటి మెజరుమెంట్సు విషయంలో, ఈ వ్యవస్థలో మార్పు రావడానికి ప్రతి శాసన సభ్యునితోను కమిటీ వేయాలని కోరుతున్నాను. వారు యిచ్చినటువంటి మెజరుమెంట్సుతో వారి పట్ల మీరు కమిటీని ప్రకటించ గలిగితే మీపట్ల వారికి విశ్వాసం కలుగుతుందని మనవి చేస్తున్నాను. నా దళితులు ఎంతోమంది చనిపోయారు. దానికి నిరసనగా వాకౌట్ చేస్తున్నానని తెలియచేస్తున్నాను.

శ్రీ బి.కె. రెడ్డి:– అధ్యక్షా, చుండూరులో జరిగినటువంటి విషాద సంఘటనలు మన అందరికి తెలిసినదే. వారికి చాలా అన్యాయం జరిగింది. రాష్ట్రంలోని పార్టీలతో

ప్రమేయం లేకుండా అందరూ గర్హించాలి. వారికి న్యాయం జరిగేటట్లు మనం అందరమూ ప్రయత్నం చేయాలి. రాజకీయ లబ్ధికోసము అసెంబ్లీలో ఈరోజున జరిగిన సంఘటన చూస్తే స్పీకరు స్థానములో ఉన్న వారికి రక్షణ లేని పరిస్థితులు కల్పించారు యిక్కడ పెద్దలు. ఇట్లాంటి పరిస్థితులు జరుగుతూ ఉంటే శాసనసభ మీద శాసనాల మీద ప్రజలకు గౌరవం ఉంటుందా అనే విషయం ఆలోచన చేయాలి. ముఖ్యమంత్రిగారిని ఇట్లాంటి పరిస్థితులు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఇట్లాంటి పరిస్థితులు జరగకుండా గౌరవ సభ్యులు ప్రవర్తనా నియమావళి పెట్టుకోవాలి. దళితుల మీద దురాగతాలు, అత్యాచారాలు జరగకుండా యిందాక సభ్యులు చెప్పినట్లుగా శాసనసభ్యులతో కమిటీ ఏర్పాటు చేసి భవిష్యత్తులో జరగకుండా చూసే ప్రయత్నం చేయాలి. దళితుల మీద జరుగుతున్న అత్యాచారాలను ఆపలేకుండా ఉన్నాము. వారిమీద జరుగుతున్న దౌర్జన్యాల పట్ల, అత్యాచారాల పట్ల ఈ రెండు కారణాలవలన మేము వాకౌట్ చేస్తూ తిరిగి సంతాప తీర్మానాలు తీసుకున్నప్పుడు సభ లోపలికి వస్తామని మనవి చేస్తున్నాను.

(డెమొక్రటిక్ పోగ్రెసివ్ ఫ్రంట్‌కుచెందిన గౌ. సభ్యులు సభనుంచి వాకౌట్ చేసిరి).

Mr. Deputy Speaker:- I request the Hon. Chief Minister to move the condolence motions.

శ్రీ యన్. జనార్ధనరెడ్డి:- నేను కండోలెన్స్ మోషన్ను మూవ్ చేసేముందు ఒక చిన్నమాట మనవి చేయ దలచుకున్నాను. ఈరోజున సభలో జరిగిన సంఘటన నాకు గానీ, ఈ సభలో ఉన్నవారికి గాని సంతోషదాయకం కాదు. కాని ఒకదేశ నాయకులు, యువకులు అసువులు బాసితే, ఆయనను హతము చేస్తే ఆయనమీద సంతాప తీర్మానాన్ని ప్రతిపాదించబోతే ఆ తీర్మానానికి అడ్డము పడే ప్రయత్నం చేసే విషయంలో మిమ్మల్ని అడ్డము పెట్టుకుని మిమ్మల్ని రాజీనామా చేయమని కోరినారు. ప్రజాస్వామ్య చరిత్రలో ఎక్కడా జరగనటువంటి విషయం యిది. అందువల్లనే దురదృష్టకరమైన ఈనిర్ణయం తీసుకోవలసి వచ్చింది. శ్రీ నరసింహులుగారు కొన్ని విషయాలు చెప్పారు. వ్యవధి యిస్తున్నాము. సభ్యులు మాట్లాడుతున్నారు. అందరి అభిప్రాయాలు తీసుకోమన్నారు మత సామరస్యముకోసము శ్రీ ఓంకార్‌గారు చెప్పినప్పుడు – మత సామరస్య విషయంలో ఈ ప్రభుత్వానికి రాష్ట్ర శాసనసభ అండగా నిలిచి అటువంటి కార్యక్రమాలు చేపట్టేందుకు ముందుకురావాలని తప్పక యోచన చేస్తుంది ఈ ప్రభుత్వము అని మనవి చేస్తున్నాను తమరి అనుమతితో సానుభూతి తీర్మానాన్ని ప్రతిపాదిస్తున్నాను. "రాజీవ్‌గాంధీగారి మరణము పట్ల ....."

శ్రీ యం. ఓంకార్:- నాదొక మనవి. ఈరోజు దుర్ఘటన జరిగింది. మేరు తీసుకున్న చర్యలు రద్దుచేసి వారిని కూడా లోపలికి పిలిస్తే బాగుంటుంది. బాగుంటుంది.

శ్రీ యన్. జనార్ధనరెడ్డి:- నేను యిప్పుడు సంతాపతీర్మానాన్ని ప్రతిపాదిస్తున్నాను మన ప్రియతమ నాయకుడు భారతదేశపు మాజీ ప్రధాని అకాల దుర్మరణంపట్ల అపార దుఃఖాన్ని.....

శ్రీ యం ఓంకార్:- సభాధ్యక్షులకు విజ్ఞప్తి చేస్తున్నాను. వారు మీ తీర్మానానికి ఏమీ విరుద్ధం కాదు. తమరు వారిని లోపలికి పిలవండి. హుందాతనంగా ఉంటుంది. అవకాశం కల్పించండి...

శ్రీ యన్. జనార్ధనరెడ్డి:- రెండున్నర గంటల తరువాతనే యీ నిర్ణయం తీసుకున్నాము డిప్యూటీ స్పీకరుగారిని అక్కడ కూర్చోకూడదనే పద్ధతిగా చెప్పారు.

సంతాప ప్రతిపాదనలు

(1) భారతదేశపు మాజీప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ మృతిపట్ల సంతాపము

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- "ప్రపంచ శాంతి, పేదప్రజల సముద్ధరణ, సౌభాగ్యము కోసము ప్రతిబింబించే విధముగా జాతి సమ్మైక్యత కోసము, జాతి సమగ్రత, జాతి సౌభాగ్యము కోసము ఆయన తన జీవితాంతం కృషిచేసిన ఆశయాల గురించి వాటిని పరిపూర్తి కోసము దృఢ సంకల్పంతో ఈ సభ ఉద్ఘాటిస్తున్నది. శోకతప్తులైన ఆ నాయకుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియచేస్తున్నాము."

రాజీవ్ గాంధీగారు లేరంటేనే నమ్మడానికి వీలు కానటువంటి సందర్భం యిది. వారు అకస్మికంగా మరణించడం అంటే మిట్టమధ్యాహ్నం సూర్యుడు అస్తమించినట్లుగానే అనిపించుతున్నది. 47 సంవత్సరాల యువకుని జీవితం అనుకోని విధంగా విషాద ఘటనగా ముగియడం అందరిని శోకపరితప్తులను చేసినది. రాజీవ్‌గాంధీ నిష్కలంక రాజకీయాలకు మానవతా విలువలకు ప్రత్యేకంగా నిలిచినటువంటి మహనీయుడు. 21 మే, 1991 తేదీనాడు శ్రీ పెరంబుదూరులో రాత్రి 10 గంటలకు శ్రీ రాజీవ్‌గాంధీ మానవతా ద్వేషిఅయిన హంతకురాలు దాడికి గురి అయి మరణించారు. ఆ హంతకురాలు చంపింది రాజీవ్‌గాంధీని కాదు, మానవతను చంపింది. మే 21వ తేదీన ఆ రోజు అంతా వారితోనే గడిపాను. శ్రీకాకుళం జిల్లా వెళ్ళి వారిని రిసీవ్ చేసుకుని వారితో విజయనగరం, విశాఖపట్టణం జిల్లాలలో పర్యటించిన ఎన్నో సభలలో పాల్గొన్నప్పుడు వారికి స్వాగతం చెప్పిన ప్రజలను ఆయన కలిసిన తీరు జ్ఞాపకము చేసుకుంటే ఆశ్చర్యము కలుగుతుంది. విశాఖపట్టణం జిల్లాలో ఓపెన్ జీపులో వెళ్ళాలన్నాడు జనాన్ని కలవడానికి... వెనుక 40వస్తున్నటువంటి ఎస్కార్టు పోలీసు వెహికిల్సు జనం ఆయనమీద పడడాన్ని ఆపుతుంటే రెండు తూర్లు వారించాడు, ప్రజలకు నాకు మధ్య మీరు అడ్డు నిలబడడానికి లేదు అని మరొక తూరి అదేవిధంగా జనం వస్తుంటే జీపు నిలిపి జీపులో ఉన్నవారిని అందరిని పొమ్మని నేరుగా ఎస్కార్టు వెహికిల్సు దగ్గరికి పోయి రెండు తాళాలు తీసుకువచ్చి జనార్ధనరెడ్డి అని నాకు పోండోవరు చేసినాడు. ఆయనకు ప్రజలకు మధ్య ఈ పోలీసు విభూతాన్ని కల్గిస్తున్నది అనేటటువంటి ఆలోచన ఆయనలో ఉంది కాబట్టి ఇటువంటి నిర్ణయాలు అనేక పర్యాయాలు ఆయన చేసినాడు, ఖమ్మంలో చేసినాడు. అలాగే మనుషులను ప్రేమించి మనుషులకోసం తనప్రాణంపోయినా ఫరవాలేదు అనుకునేటటువంటి మహానాయకుడు ఆయన అని ప్రజల హృదయాలలో నిలిచిపోయింది అని మనవి చేస్తున్నాను. సాయంకాలం 6 గంటలకు ఆయన, వారితోబాటు నేను మద్రాసుకి వెళ్ళాలి ఆయన విమానంలో 6 గంటలకు

విమానాశ్రయానికి రాగలిగినాము. రాగానే పైలెట్ చెప్పినాడు. ఈ విమానానికి కొంత టెక్నికల్ డిఫెక్టు వచ్చింది అది పోయేదానికి వీలు పడదు, ప్రయాణానికి వీలు పడదు అని. ఆయన స్వయంగా వెళ్ళి తనిఖీ చేసివచ్చి ఈ రాత్రికి మనం ఇక్కడ నిద్రపోవలసిందే వీలు పడదు అని చెప్పినాడు. గెస్టుహౌసుకి సగము దూరముదాక వెళ్ళాము. దారిలో పోలీసు ఆఫీసరు మీ విమానం సిద్ధముగా ఉంది రిపేరు అయింది రమ్మంటున్నాడు పైలెట్ అని చెప్పాడు. అప్పుడు బాగానే ఉంది గాని ఈ రోజు ఆలోచించుకుంటే ఆయనను ఆ రోజున మృత్యువు మళ్ళీ వెనక్కి పిలిచింది అనిపిస్తుంది మేమ్మల్ని ఢిల్లీలో ప్రధానమంత్రిగా మాస్తాను కలుసుకుంటాను అనిచెప్పి వెళ్ళిపోయాను. 8-30కు మద్రాసులో దిగి 10-30కి ఆయన ఈ ఘోర మరణానికి గురి అయ్యారని తెలిసి తిరిగి వెంటనే వెళ్ళి ఆయన భౌతిక దేహముతో ఢిల్లీకి పోవలసినటువంటి దురదృష్టం కలిగింది నాకు. అది తలచుకుంటేనే గగుర్పాటు, ఆలోచనకు అందనటువంటి సన్నివేశమని మీకు మనవి చేస్తున్నాను. అధ్యక్షా, సంజయ్‌గాంధీ వారి సోదరుడు మరణించిన తరువాత అనివార్య పరిస్థితులలో వారి తల్లికి అండగా నిలవవలసి వచ్చింది. రాజీవ్‌గాంధీకి రాజకీయాలలో నిలవడం ఆనాడు సుతరాము ఇష్టము లేదు. సుతరాము ఇష్టము లేకపోయినా దేశ పరిస్థితిదృష్ట్యా ఆయన రాజకీయాలలోనికి వచ్చి ఆయన మొట్టమొదటి సారిగా ఈదేశంలో సారథ్యం వహించి నిర్వహించింది ఏసియాడ్ ఆటల పోటీలు. అది ప్రతిపక్షము, ఏ పక్షము అని లేకుండా అందరు ఆ కార్యక్రమాన్ని శ్లాఘించారు. ఆయనకు ఉన్నటువంటి ఆర్గనైజేషనల్ కెపాసిటీస్ అండర్‌స్టాండింగు కెపాసిటీస్ ఆనాడు బయట పడ్డాయి. 1983లో అఖిలభారత కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా ఆ పార్టీకి ఒక నూతన ఉత్సాహాన్ని ఇచ్చి యువ శక్తిని పెంచి ఈ దేశంలో తిరుగులేని పార్టీగా చేయాలి అనేటటువంటి తపన పడ్డాడు ఆయన. సారథ్యం వహించినాడు. కృతకృత్యుడు అయినాడు. రాజకీయ అనుభవాలు పెద్దగా లేకపోయినా ఎడ్మినిస్ట్రేషన్‌లో చాల అనుభవము లేకపోయినా పట్టుదల పెట్టుబడి పెట్టినటువంటి ఆ మహానీయుడు అన్ని విషయాలను కూలంకషంగా అర్థము చేసుకుని కేవలం నాయకత్వ స్థాయికాదు, దేశ నాయకత్వమే కాదు ఇంటర్‌నేషనల్ స్థాయికి కూడ ఎదిగినటువంటి వ్యక్తి అయినాడు. ఆయన ప్రధానిగా ఇంటర్‌నేషనల్ పెర్సన్‌నందు కూడ డీల్ చేసిన విషయం చూస్తే అందరు పెద్ద పెద్ద నాయకులు ఇతర దేశ నాయకులు కూడ ముక్కుమీద వేలు వేసుకున్నారు ఆ యువకుడు చేసినటువంటి కార్యక్రమానికి. 1984 అక్టోబరులో ఆయన తల్లి ఆనాటి ప్రధాని ఇందిరా గాంధీగారిని కొంతమంది మతోన్మాదులు పొట్టన పెట్టుకుంటే ఆనాడు చెలరేగినటువంటి అగ్ని జ్వాలలలో దేశం అంతా కుతకుత మండుతున్నప్పుడు నాను నాయకత్వం వహించి ప్రధాని అయి దేశాన్ని శాంతి భద్రతలపైపు నడిపించుకుని పోయినటువంటి దిట్ట అని మనవి చేస్తున్నాను. 1985లో ఆయన ప్రధాని అయిన తరువాత పంజాబు తరువాత అస్సాము ఒప్పందాలు కుదుర్చుకున్నారు. శ్రీలంకతో ఒప్పందం కుదుర్చుకున్నాడు. శాంతివైపు ఈ దేశాన్ని ఇతర దేశాలతో సఖ్యతకోసంగా ఎంతో ఆరాట పడ్డాడు. బయట దేశాల్లో ఆయన పరిపాలన నిజంగా చెప్పాలి అంటే ఈ దేశంలో ఆర్థిక సాంఘిక అన్ని రంగాలలోను ఒక కొత్త వరవడి పెట్టినాడు ఆయన. ఏనాడూ లేనటువంటి ఉత్పత్తులు, ఆహారధాన్యంలో 175 లక్షల టన్నులు భారతదేశంలో ఏనాడూ పండించలేదు. ఆ స్థాయికి తీసుకువెళ్ళాడు. పారిశ్రామికాభివృద్ధి 6 శాతానికి మించి ఏనాడూ లేదు. ఈ దేశంలో 12 శాతానికి పెంచగలిగినాడు. సాధించ గలిగినాడు. అలాగే నేషనల్ ఎడ్యుకేషన్‌పాలసీని ఒక నూతన

దృక్పథంతో ఎవరినో కమిషన్ వేసి కాకుండా ప్రజలందరిని ఇన్‌వాల్వుచేసి, అందరి భావాలను తీసుకుని ఈ దేశానికి అనువైన ఒక విద్యావిధానాన్ని రూపొందించారు. నేషనల్ అగ్రికల్చరల్ పోలసీని డెవలప్ చేసినాడు. ఈ దేశంలో అగ్రో క్లెమాటిక జోన్సుగా ఈ దేశాన్ని విభజించి ఎక్కడ ఏది పండించాలో అగ్రికల్చరల్‌గా ఆలోచించినవారు గతములో ఎన్నడూ లేరు. సాంకేతిక పరంగా, స్సెంటిఫిక్‌గా ఆలోచించినటువంటి వ్యక్తి ఆయన. నేషనల్ అగ్రికల్చరల్ పోలసీ డెవలప్ చేసినారు. నేషనల్ ఇండస్ట్రియల్ పోలసీ డెవలప్ చేసినాడు. నేషనల్ ఎన్విరాన్‌మెంటు పోలసీ డెవలప్ చేసినారు. ఏ పని చేసినా, రాజీవ్ గాంధీకి సన్నిహితంగా ఉండి చూసినా దూరముగా ఉండి చూసినా ఒక స్సెంటిఫిక్ ఎప్రోచ్ ప్రతి దాంట్లోను ఉంటుంది గాని ఏదో ఎడ్మినిష్ట్రేషన్ చెప్పింది చేసుకు పోయే పద్ధతి కానే కాదు. పంచాయతీ రాజ్ వ్యవస్థను, ప్రజాస్వామ్య పునాదులు గట్టి పడాలి అంటే, ప్రజాస్వామ్య వ్యవస్థ గట్టి పడాలి అంటే పంచాయతీరాజ్ వ్యవస్థను బాగుపరచందే ప్రయోజనం లేదు. వారికి అధికారాలను, విధులను సరిఅయిన నిధులను ఇవ్వాలి వారి గ్రామాల అభివృద్ధికి వారే నిర్ణయించుకోవాలని చెప్పి జవహర్ రోజ్‌గార్‌యోజనలాంటి కార్యక్రమాలు ప్రవేశ పెట్టారు. మున్సిపాలిటీ అభివృద్ధి పడడానికి నెహ్రూ రోజ్‌గార్ యోజన ప్రవేశ పెట్టారు. అలాంటి దృక్పథంతో ఆలోచన చేసినటువంటి నాయకత్వం గతములో ఎన్నడూ లేదని మనవి చేస్తున్నాను. 1989లో పార్లమెంటు ఎన్నికలు జరిగితే పార్లమెంటులో అత్యధిక మెజారిటీ కలిగినటువంటి సింగిల్ లార్జెస్టు పార్టీగా కాంగ్రెస్‌పార్టీ అయితే కాని ప్రజల మద్ధతు నాకు, నా పార్టీకి లేదు కాబట్టి నేను ప్రధానిగా ప్రమాణస్వీకారం చేయను అనిచెప్పి ప్రజాస్వామ్య పునాదులకు ప్రజాస్వామ్య విలువలకు విలువలు ఇచ్చిన వ్యక్తి రాజీవ్‌గాంధీ అని మనవి చేస్తున్నాను. అటువంటి వ్యక్తి, మేలో జరిగిన ఎన్నికలలో తిరిగి మళ్లీ ప్రధాని అవుతాడు అని చెప్పి ఆలోచిస్తున్న సమయంలో ఇంతటి ఘోరదాడికి గురి అయి మనలో లేకుండా పోయినాడు. ఆ నాయకత్వం, ఆ నాయకత్వాన్ని చంపితే దేశాన్ని ముక్కచెక్కలు చేయగలము అనేటటువంటి ధోరణిలో ఆ ఘోరము చేసినారు. కాని ఇందిరాగాంధీ, సంజయ్ గాంధీ చని పోయినప్పుడు ఒకటి చెప్పింది, మాకందరికి Sorrow and grief should not come in the way of public life. ప్రజాస్వామ్యపరముగా ప్రజా ప్రతినిధులు నిర్వహించే కార్యక్రమంలో దు:ఖము, ఆవేదన అడ్డము రాకూడదు అని. ఆవిధంగానే కాంగ్రెస్ పార్టీ తిరిగి ఎన్నికలలో నిలబడి చరిత్రలో లేనివిధంగా ప్రశాంతంగా ఎన్నికలు జరుపుకుని తిరిగి కాంగ్రెస్ పార్టీ నాయకుడుని ఏకగ్రీవముగా ఆయన చెప్పినటుచంటి మార్గంలో నడిచేటటువంటి, తన తల్లి చెప్పినటువంటి మార్గంలో నడిచేటటువంటి వ్యక్తి, అటువంటి వ్యక్తి, ఈ గడ్డమీద పుట్టినటువంటి వ్యక్తి మన పి.వి. నరసింహారావుగారి నాయకత్వాన్ని తిరిగి మళ్లీ కాంగ్రెస్ పార్టీ గెలుపొందింది. నరసింహారావుగారు చెప్పినట్టు అదే స్థిరపడ్డ గల నాయకత్వం మనందరం కలిసినప్పుడే అటువంటి స్థిరపడుగల నాయకత్వం వస్తుంది అని ఆయన పరిష్కారం చేయాలి అన్నటువంటి సమస్యలను పరిష్కారం చేయాలి. అది అంతా ఒక కాంగ్రెస్ పార్టీ చేసేది కాదు. కన్‌సెన్‌సెస్ అందరము కలిసి చేద్దాము అనే దృక్పథంతో ఈరోజు రాజీవ్‌గాంధీ కలలను ఆశయాలను నిజమని నిరూపించుకోవాలని ప్రధాని నరసింహారావుగారు చెప్పారు. రాజీవ్‌గాంధీగారి

మరణం ఈసభకు ఎంతో శోక తప్తము అయిందని నేను మనవి చేస్తూన్నాను. ఇటువంటి సమయంలో మీరు, కాంగ్రెస్ వ్యక్తులు అందరము కలిసి ఈసభలో ఆ నాయకుడుకి నివాళులు అర్పించాల్సి ఉంటే నివాళులు అర్పించను అంటూ ఆ దృష్ట్యా కొంతమంది దీనికి వేరే సాకుతో తీసుకురావడం నాకు బాధగా ఉంటే బాధాకరమైనటువంటి విషయం నేను చేయవలసి వచ్చినందుకు బాధగా ఉన్న ఈరోజు రాజీవ్‌గాంధిగారి ఆశయాలకు అనుగుణంగా ఈ సభ కృషి చేస్తుంది అని చెప్పి వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి మీద్వారా నా సంతాపాన్ని తెలుపుతున్నాను

శ్రీ సివెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, కే.శే. రాజీవ్‌గాంధీగారు అతి చిన్న 2
వయస్సులోనే భారతదేశానికి ప్రధాన మంత్రిగానే కాకుండా యావత్ ప్రపంచ దేశాలలో న
మంచిపేరు సంపాదించుకొన్నారు. రాజీవ్‌గాంధీగారి ఈ దుస్సంఘటన జరిగేదానికి ఒక రోజు ముందుగా, వారు మన ఆంధ్రప్రదేశ్‌లో వుండడం, తరువాత దారుణమైన ఈ దుస్సంఘటనకు వారు గురికావడం, భారతదేశములో ముఖ్యంగా మన ఆంధ్రప్రజలు మరువరానిది ఈ దుస్సంఘటన, ఈ దుస్సంఘటన – భారత జాతినే చీల్చాలనే ప్రయత్నము చేసిన దుష్టశక్తులు. ఈ భారత దేశములో సమగ్రతను చీల్చివేయాలనే భావంతో ఈ దారుణ సంఘటన జరిగింది. దానికొక కుటుంబము బలి కావలసి వచ్చింది. ఇటువంటి ఈ అంశాన్ని భారతదేశములో ప్రజాస్వామిక వ్యక్తులే కాకుండా, అన్ని రాజకీయ పార్టీలు భారతదేశం భవితవ్యం గురించి ఆలోచన చేయవలసిన అవసరం వుంది. శోకార్తులైన కే.శే. రాజీవ్ గాంధీగారి కుటుంబానికి మా పార్టీతరఫున మా సంతాపాన్ని తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ వి. హనుమంతరావు (పిమయత్‌నగర్):– అధ్యక్షా, ప్రియతమ నాయకుడైన రాజీవ్‌గాంధీగారు యావత్ భారతదేశములోనే కాకుండా, అతి చిన్న వయస్సులోనే ప్రపంచ దేశాలలో పేరు ప్రఖ్యాతులు గాంచి,–ఎంతోమంది మేధావులు ఇంత చిన్న వయస్సులోవున్న వీరు భారతదేశానికి ఏవిధంగా ప్రధానమంత్రిగా కొనసాగుతారని ఆలోచన చేసే సమయంలో మనదేశములోనే కాకుండా, ప్రపంచ దేశాలలో పేరు ప్రఖ్యాతులు గాంచి, నిజంగా బడుగు వర్గాలకు సహాయం చేయాలనే వారి ఆలోచనా విధానము – వారి తాతగారి పేరయిన జవహర్‌లాల్ నెహ్రూగారి పేరుమీద, "జవహర్ రోజ్‌గార్" అనే పథకాన్ని పెట్టి, గ్రామము అభివృద్ధి చెందితేనే దేశము అభివృద్ధి చెందుతుందనే మహాత్మాగాంధీగారు కన్న కలల కనుగుణంగా, గ్రామమంటే స్వరాజ్యము తేవాలనే ఆలోచనా విధానము కలిగిన వ్యక్తి వారు. అంతేగాకుండా, ఈ దేశములో బడుగు వర్గాలయిన హరిజనులు గాని, గిరిజనులు గానీ వారికి కూడా అందరితో సరిసమానంగా హక్కు కల్పించి, సమాజంలో ముందుకు తేవాలని ఆ మహాతల్లి కే.శే. ఇందిరాగాంధీగారు 20 అంశాల కార్యక్రమాన్ని తీసుకొని, బ్యాంకుల ద్వారా, పేదప్రజలకు రుణాలను ఇచ్చారు. వారి భవిష్యత్తును బాగు చేయాలనే ఆలోచన కలిగిన వ్యక్తి రాజీవ్‌గాంధీగారు. అంతేగాకుండా, నిజంగా మనరాష్ట్రములో వారు ఎన్నో పర్యాయాలు వచ్చి, కోస్తాప్రాంతాలలో విపరీతమైన తుఫాను వచ్చి, ప్రజలు ఇబ్బందులకు గురయినప్పుడు, వారు స్వయంగా, కాలువల వెంట, నీళ్లు, బురద అనుకోకుండా ఆ ప్రాంతాలు తిరిగి, ప్రజల ఇబ్బందులను తెలుసుకొని, ప్రభుత్వానికి ఆదేశాలిచ్చి,

కేంద్రమునుండి కొన్ని కోట్ల రూపాయలు వరద బాధితులకు ఇచ్చారు. నేను వారి వెంట వుండి ఎక్కువగా తిరిగే అవకాశము కలిగింది కనుక ముఖ్యంగా వారు ఎప్పుడయితే ఖమ్మం జిల్లాకు వచ్చినప్పుడు వారు అడవి ప్రాంతాలయిన గిరిజన ప్రదేశాలను సందర్శించి వారి కష్టసుఖాలను తెలుసుకోవలెనని, అధికారులయితే వారు తెలిసిన ప్రాంతాలకే తీసుకొని వెళ్లుతారని మారుమూల ప్రాంతాలకు తీసుకొని వెళ్లరని తలంచి, తమ ప్రాణాలను కూడా లెక్కపెట్టకుండా, వారు మారుమూల గ్రామాలను సందర్శించి, వారి బాగోగులను తెలుసుకొన్న వ్యక్తి, ఈనాడు మన మధ్య లేరు. ఆఖరి రోజున జనార్దనరెడ్డిగారు, నేనూ వారితో వుండే అవకాశము మాకు వచ్చింది. ఆనాడు మృత్యువే తీసుకొని పోయినట్లు – ఐదు కిలోమీటర్లు వచ్చిన తరువాత నిజంగా, రాజీవ్‌గాంధీగారు ప్లెలట్‌గా వుండినారు గనుక, వారికి టెక్నికల్ విషయం బాగా తెలుసు. కాబట్టి ఇక్కడ ఇపుడువుండి హైద్రాబాదే వెళ్లుదాము అని వారు కారులో చెప్పినమాటలు ఈనాటికి కూడా గుర్తు వస్తున్నాయి. 'ఈరోజు రెస్ట్ తీసుకుంటాను. డిస్టర్బ్ చేయవద్దు. ఉదయం 5 గంటలకు పాండిచ్చేరి వెళ్లవలసివుంది అని అన్నారు. నిజంగా వారు వసిపోయిన తరువాత, రెస్ట్ కొరకే వసిపోయినట్లుగా మాకు అనిపిస్తున్నది. వారు ప్రధానమంత్రిగా వున్నప్పుడు, నాకు తెలియకుండా, ఎన్నో విషయాలలో "పోలీసులు నన్ను ప్రజల వద్దకు పోనీయకుండా అడ్డు పడుతున్నారు, నేను ప్రజల మధ్యనికి, ప్రజలలోకి వెళ్లనీయండి" అని చెప్పి మారుమూల గ్రామప్రజలను కలుసుకొనేవారు. హైదరాబాదులో సద్భావన యాత్ర చేస్తే, కొన్ని లక్షల మంది యాత్రలో పాల్గొన్నారు. అటువంటి వ్యక్తి ఈనాడు లేరు. వారి ఆశయాలను తూచా తప్పకుండా పాటించాలి. కారంచేడులో, నీరుకొండలో హరిజనులపై దాడి జరిగితే, వారిని ఆదుకోవాలని గట్టిగా పట్టుపట్టినటువంటి వ్యక్తివారు. ఈరాష్ట్రములో బడుగు వర్గాలవారికి అన్యాయం జరుగకుండా చూడవలసిన బాధ్యత పి.సి.సి. అధ్యక్షునిగా నాపై వుంది. అదేవిధంగా ముఖ్యమంత్రిగారిపై వుంది. చుండూరులో జరిగిన సంఘటనకు బాధ్యులైన వారు ఎంత పెద్దవారయినా తప్పనిసరిగా వారిని శిక్షించాలనేదే కాంగ్రెసు పార్టీ కర్తవ్యం. అది చేసినప్పుడే రాజీవ్‌గాంధీగారిని నివాళులు అర్పించిన వారమవుతాము. ఇపుడు ప్రవేశపెట్టిన ఈ సంతాప తీర్మానాన్ని సపోర్ట్ చేస్తూ, రాజీవ్‌గాంధీగారి కుటుంబ సభ్యులయిన సోనియాగాంధీగారికి, రాహుల్‌కు, ప్రియాంకకు నా హృదయపూర్వక ప్రగాఢ సానుభూతిని ప్రకటిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎం. ఓంకార్:– అధ్యక్షా, మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీగారియొక్క దుర్మరణముపై సభా నాయకులు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మా పార్టీ పూర్తిగా బలపరుస్తున్నది. వారి యొక్క రాజకీయ సిద్ధాంతాలతో, ఇతర కార్యక్రమాలతో మాకు అనేక విషయాలలో బేధాభిప్రాయాలు వున్నప్పటికీ, వారొక గొప్ప శాంతికాముకుడుగా, చాలా చిన్న వయస్సులోనే ప్రపంచకీర్తిని ఆర్జించడం, దాని ఫలితంగా మనదేశము యొక్క ప్రతిష్టను పెంచడం జరిగింది. వారి మరణం దేశానికి చాలా నష్టం. వారొక ప్రముఖ దినపత్రికకు ఇంటర్వ్యూ ఇస్తూ కొందరు వ్యతిరేకశక్తులు అనేక అభివృద్ధి చెందుతున్న దేశాలలో అస్థిరతను, అరాచకాన్ని సృష్టించి, రాజకీయ హత్యలవంటి దుర్మార్గాలకు పాల్పడుతున్నారని చనిపోయే ముందు అన్నారు. అందులో రష్యానే కాదు సుమా, సోవియట్ యూనియన్ మిగిలిన

సామ్రాజ్యవాద దేశాలు చాలా నిశితంగా చెప్పాయి· ఏ విభేదాలున్నా ఏ అవసరాలున్నా, ఆ సందర్భంలో చాలామంది నిశితంగా చెప్పారు· అసలు ఆ సంఘటన ప్రస్తావన ఆ ఇంటర్వ్యూలో ఎందుకు వచ్చింది? అది రాజకీయంగా బాగా చర్చకు వచ్చింది· మనకు తెలుస్తూనేవుంది· ఎల్·టి·టి·ఇ·కి సంబంధించిన వారు ఎవరయితే ఈ ఘాతుకానికి పాల్పడ్డారో వారి వెనుక సామ్రాజ్యవాదుల హస్తంవుంది· అదే సమయంలో ఒక గుణపాఠము తీవ్రంగా తీసుకోవలెను అందుకు కాంగ్రెస్‌వారు నొచ్చుకోకూడదు· రాజకీయ స్వార్థపూరితగ్రూపు ముఠా-రాజకీయ ప్రయోజనాలకోసము సంఘ వ్యతిరేక శక్తులను పెంచడంవల్ల, పాముకు పాలు పోసి నట్లయింది· పంజాబు సంఘటన, ఎల్·టి·టి·ఇ; కాశ్మీర్, అస్సాం, ఆంధ్రప్రదేశ్‌లలో హింసాత్మక సంఘటనలు జరుగుతూ వుండడం ఒక పెద్ద గుణపాఠంగా తీసుకోవాలి· ఇలాంటి హింసాత్మకమైన చర్యలకు సపోర్ట్ ఇవ్వడం మంచిదికాదు· ఇదొక పెద్ద గుణపాఠంగా తీసుకోవలసిన అవసరం వుంటుంది· రాజీవ్‌గాంధీగారి మరణంపట్ల నేను మా పార్టీతరఫున పూర్తి సానుభూతిని ప్రకటిస్తున్నాను· వారి కుటుంబానికి మా ప్రగాఢ సానుభూతిని తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను·

శ్రీ ఏ· వీరప్ప(నల్లమడ):- అధ్యక్షా, యీ దేశంకోసము రాజీవ్‌గాంధీగారి కుటుంబ సభ్యులు అందరూ వారి ప్రాణాలను అర్పించిన సంగతి యిక్కడ వేరే చెప్పనక్కర లేదు· ఇందిరాగాంధీకి తను హత్యకావింపబడతానని తెలిసికూడా యీదేశ సమగ్రత కోసము నా ప్రాణాలను అర్పించడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పారు· అదేవిధంగా ఆమె తరువాత హత్య కావింపబడింది· అది ఎందుకు జరిగిందంటే వారి నాయకత్వము క్రింద యీదేశం ఉంటే తప్పకుండా కాంగ్రెసుపార్టీ బలపడి యీదేశం బలపడి వారి నాయకత్వం నిర్విరామంగా సాగుతుందనే ఉద్దేశ్యంతో యీదేశమునకు వారి ప్రాణాన్ని బలిపెట్టారు· ఇపుడు ఇందిరా గాంధీగారి తోవలోనే రాజీవ్‌గాంధీగారు కూడా యీదేశంకోసం వారి ప్రాణాలను త్యాగం చేసారు· వారి ఉద్దేశాలు ఏమిటో మనం గ్రహించి ముఖ్యంగా సమాజంలోని వీకర్ సెక్షన్స్ అభివృద్ధిలోనికి రావడానికి దోహదంచేస్తూ నవసమాజాన్ని నిర్మించాలని వారు అనుకున్న కలలను మనం అమలు జరిపినపుడే వారి ఆత్మకు శాంతి కలుగుతుంది· ముఖ్యంగా రూరల్ ఏరియాలలో వారికిఉన్న పలుకుబడి, గ్రామీణ ప్రజలపట్ల రాజీవ్‌గాంధీగారికి ఉన్న ఆశక్తి మనం గుర్తించుకోవలసిన విషయాలు· రాజీవ్‌గాంధీగారి సిద్ధాంతాలను అన్నింటిని మనం స్మరణకు తెచ్చుకొని వాటన్నింటిని మనం భవిష్యత్తులో ఆచరణలో పెట్టాలి· ఏవో యిపుడు వారికి సానుభూతి నివాళులను అర్పించినంతమాత్రాన సరిపోదు· వారి ఆదర్శాలను అమలులో ఉంచినపుడే వారికి సరైన నివాళులు అర్పించినట్లు అవుతుంది· శ్రీ రాజీవ్‌గాంధీ మరణంపట్ల నా ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలుపుకుంటూ వారి కుటుంబ సభ్యులకు నా సానుభూతిని తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను·

శ్రీ కె· ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రపురం):- అధ్యక్షా, గౌరవనీయులు కేర్తి శేషులైన మన ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీగారి మృతిపట్ల సానుభూతిని తెలిపే తీర్మానాన్ని ప్రవేశపెట్టిన దానిని నేను బలపరుస్తున్నాను· రాజీవ్‌గాంధీగారు చిన్నతనంలోనే అత్యంత పెద్ద ప్రజాస్వామ్యదేశానికి ప్రధానమంత్రి కాగలిగారు· ప్రపంచంలో ఉన్న దేశాలలో

ప్రధానమంత్రులలో అందరికంటే కూడా మన రాజీవ్‌గాంధీగారు అతి చిన్నవారు. అటువంటి వారిని చిన్నతనంలోనే ఎల్.టి.టి.ఇ. వారు ప్రధానమంత్రిమీద జరిపిన హత్యాకాండ మూలంగా ఏర్పడిన దానిమీద యీ సంఘటనలు ఇకముందు జరగకుండా ప్రతీవారు ఖండించాలి. ఏదైనా భారతదేశం సమగ్రతను చేల్చడానికి యీ సంఘవిద్రోహులు ఇటువంటి దారుణ చర్యలు చేయడానికి పూనుకుంటున్నారు. ఇపుడు శ్రీ రాజీవ్‌గాంధీ మృతిపట్ల నా ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలుపుకుంటున్నాను. వారి ఆత్మకు శాంతి కలుగజేయాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను. ఇందిరాగాంధీవంటి వారు యీ దేశ సమగ్రతను కాపాడడం కోసం వారి ప్రాణాలను అర్పించారు. ఇపుడు శ్రీ రాజీవ్‌గాంధీగారుకూడా దేశ సమగ్రత క్రోసం పాటుపడి వారి ప్రాణాలను అర్పించారు. వారియొక్క డెమొక్రటిక్ ప్రిన్సిపుల్స్ అన్నింటినీ మనం అవగాహన చేసుకుంటూ వాటిని ఆచరణలో పెట్టాలని కోరుతూ, రాజీవ్‌గాంధీ గారికి మనశ్శాంతి ప్రసాదించాలని భగవంతుని కోరుతూ, వారి కుటుంబ సభ్యులకు నా సానుభూతిని తెలుపుకుంటూ సెలవుతీసుకుంటున్నాను.

వైద్య, ఆరోగ్యశాఖామంత్రి (శ్రీ కె. రోశయ్య):– అధ్యక్షా, యిపుడు రాజీవ్ గాంధీగారి మరణంవల్ల భారతదేశం ఒక మహానాయకుని కోల్పోయే పరిస్థితి ఏర్పడి మనకు సరైన నాయకత్వము లేని పరిస్థితులలో మనం పడిపోయాము. ప్రతి జీవికి కూడా జననము, మరణము కూడా తప్పవు. ఎవరమూ కూడా మరణాన్ని తప్పించుకోలేరు. అట్లాగే మన మాజీ ప్రధానమంత్రి, కీర్తిశేషులు రాజీవ్‌గాంధీగారుకూడా వారి మరణాన్ని తప్పించుకోలేకపోయారు. కాని రాజీవ్‌గాంధీగారు మాత్రం దుష్టశక్తులచే దారుణంగా హత్యచేయబడి మరణించడం మాత్రం మనం మరచిపోలేము. అది చాలా విచారకరమైన సంఘటన. ఇపుడు మిత్రులు చాలామంది చెప్పినట్లు రాజీవ్‌గాంధీ కుటుంబ సభ్యులందరూ కూడా మన భారతదేశం కోసం ప్రాణాలు అర్పించారు. ఇందిరాగాంధీగారిని ఏ విధమైన అరాచకశక్తులు దారుణంగా హత్య కావించారో అదేవిధంగా మన రాజీవ్‌గాంధీగారిని కూడా ఎల్.టి.టి.ఇ. వారు దారుణంగా హత్యచేసారు. కాని రాజీవ్‌గాంధీ ప్రజలందరిని ఉత్తేజపరచిన రాజకీయనాయకుడు. కేవలం ఆయన భారతదేశ ప్రధానమంత్రిగానే కాకుండా, అఖిలభారత కాంగ్రెసు పార్టీకి అధ్యక్షుడుగానే కాకుండా ప్రజలలో ఒక మనిషిగా ఆయన గౌరవింప బడినాడు. ఆయన దేశంలోని యువకులనందరిని ఉత్తేజపరచిన వ్యక్తి. 1984 సంవత్సరంలో శ్రీమతి ఇందిరాగాంధీగారు హత్యకావింపబడినారు. ఆవిడ హత్యచేయబడిన తరువాత ఆవిడ కుమారుడు శ్రీ రాజీవ్‌గాంధీని ప్రధానమంత్రిగా పదవీ బాధ్యతలు అపుడు స్వీకరించిన తరువాత 1984 సంవత్సరంనుంచి కాంగ్రెసుపార్టీ కొంతకాలంపాటు పరిపాలించినా తరువాత ఆ పార్టీ కొంత దెబ్బతిన్నది. తరువాత ఎన్నికలలో పూర్తి మెజారిటీ కాంగ్రెసుపార్టీకి రాకపోయినా రాజీవ్‌గాంధీగారిని ప్రధానమంత్రిగా పదవీ బాధ్యతలు ఇతర పార్టీలవారితో కలిసి ఏర్పాటుచేసిన ప్రభుత్వంతో స్వీకరించనున్నపుడు రాజీవ్‌గాంధీగారు అందుకు అంగీకరించలేదు. కేవలం ఆయన ప్రతిపక్షనాయకుని హోదాలోనే కూర్చోడానికి నిశ్చయించుకున్నారు. ప్రజలు తమ పార్టీకి పూర్తి మెజారిటీ యివ్వనపుడు ప్రజల విశ్వాసం పూర్తిగా లభించినపుడే ఆయన ప్రధానమంత్రి అవుతానని అన్నారు. ప్రధానమంత్రి హోదాను ఆవిధంగా తిరస్కరించడం అనేది మామూలుగా జరిగే పనికాదు. అటువంటి ప్రధాన మంత్రిగారు యీ ఎలక్షన్స్‌లో పూర్తి మెజారిటీ కాంగ్రెసుకువచ్చి ప్రధానమంత్రి అయ్యే

అవకాశాలు ఉన్నపుడు అత్యంత దారుణంగా హత్యకావింపబడినారు. ఈ జరిగినటువంటి 3 హత్యాకాండపట్ల ఈ దేశములో పార్టీలకు అతీతంగా ప్రజలందరూ కూడా ఈ హింసాతత్వాన్ని ఖ నిరసిస్తూ ముందుకు రావడం అనేది కొంచెము ఆశ కలిగిస్తూ ఉన్న మాట. ఏమైనప్పటికి కూడా అధ్యక్షా, మరణించిన శ్రీ రాజీవ్‌గాంధీ ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి పిల్లలైనటువంటి రాహుల్, ప్రియాంకాగార్లకు కానివ్వండి, వారి సతీమణి సోనియాగాంధీ గారికి అలాగే వారి బంధువులకు, వారి కుటుంబ సభ్యులందరికి నా ప్రగాఢ మైన సానుభూతిని తమ ద్వారా తెలియపరుస్తూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టినటువంటి ఈ సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. జగపతిరావు (కరీంనగర్):– అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టి నటువంటి ఈ సంతాప తీర్మానాన్ని నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. ముఖ్యంగా రాజీవ్‌గాంధీగారు భారతదేశములో అచంద్రార్కం జ్ఞాపకం ఉండేలా చేసినటువంటి మూడు ముఖ్యమైన విషయాలను ఈ సందర్భముగా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. వారు ప్రధానమంత్రి కాగానే దేశాన్ని 21వ సెంచరీ వైపు పురోగమనానికి తీసుకుపోతామనే వారు తీసుకున్నారు. బహుశా చాలామంది మరిచిపోయి ఉంటారు. ఈరోజు మనము కంప్యూటర్స్ యుగములో అడుగుపెట్టడం, ఎలక్ట్రానిక్స్ యుగములో అడుగుపెట్టడం, ఇండస్ట్రియల్ యుగములో అడుగుపెట్టడం అనేటటువంటిది యువ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీగారు చెప్పిన కార్యక్రమం ద్వారా ఈరోజు మనదేశం ఎన్నో రంగాలలో ఒక మోడర్న్ సైజేషన్ వైపు మనము ముందుకు వెడుతున్నామన్న విషయం నేను సభకు గుర్తు చేస్తున్నాను. రెండవ విషయం – గ్రామాలలో అభివృద్ధి కుంటుపడినప్పుడు, సంకుచిత పథకాల కొరకు రాష్ట్ర ప్రభుత్వాలు డబ్బును దుర్వినియోగం చేసినప్పుడు బడుగు వర్గాలకు, గ్రామీణ అభివృద్ధి కొరకు రోజ్‌గార్ విధానాన్ని, జవహర్ రోజ్‌గార్, నెహ్రూ రోజ్‌గార్ యోజనలను రూపొందించి పట్టణాభివృద్ధి కొరకు, గ్రామీణాభివృద్ధి కొరకు ప్రత్యేక నిధులు ఒక పథకం ద్వారా, ఒక యోజన ద్వారా, ఒక వ్యవస్థ ద్వారా రూపొందించి చిరకాలం నిలబెట్టు చేసినటువంటి ఖ్యాతి రాజీవ్‌గాంధీగారికి దక్కుతుంది. ఈ రెండు విషయాలకంటే మరొక ముఖ్య విషయం ఏమిటంటే ఆయన చాలా ధైర్యవంతుడు, సాహసవంతుడు. తన ప్రాణాలను, తన కుటుంబ సభ్యుల ప్రాణాలను లక్ష్యం చేయకుండా కొన్ని బోల్డ్ డెసిషన్స్ దేశ రక్షణ కొరకు తీసుకున్న విషయం నేను మీ ద్వారా సభకు గుర్తు చేస్తున్నాను. మరి అప్పుడు ఉండేటటువంటి వెన్నెముక లేని, బలహీనమైన ప్రభుత్వాలు దేశములో అరాచక పరిస్థితులను గమనించి కూడా చడీచప్పుడు లేకుండా కూర్చున్నప్పుడు, ఒక ప్రక్కన తమిళనాడులో శ్రీలంకకు సంబంధించిన ట్రైగర్స్ స్థావరాలు ఏర్పరచినప్పుడు, అస్సాములో ఇన్‌సరెక్షన్స్ ఏర్పడినప్పుడు, ఇంకొక ప్రక్క పంజాబులో టెర్రరిజం విచ్చలవిడిగా వ్యాపించినప్పుడు ఈ ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకోకపోగా, రాజీవ్‌గాంధీగారి స్ఫూర్తివల్లనే అటువంటి నిర్ణయాలు తీసుకొని మరి అస్సాములో ఇన్‌సరెక్షన్స్, ఇటు తమిళనాడులో, అటు పంజాబులో టెర్రరిజానికి వ్యతిరేకముగా అప్పటి ప్రభుత్వాలకు స్ఫూర్తినిచ్చి కొన్ని తగు నిర్ణయాలకు వారే కారకులైనారని ఈ సభకు నేను గుర్తు చేస్తున్నాను. మరి అటువంటి ఒక యువ నాయకుడు, దేశానికి స్ఫూర్తినిచ్చిన ఓ నాయకుడు దేశాన్ని అభ్యుదయ

మార్గంలో నడిపించే నాయకుడు మన దేశములో, మన నడిగడ్డనే ఇతర దేశస్థుల హస్తా లతో చావడం మనకు దురదృష్టకరం, మన దేశానికి కూడా దురదృష్టకరమని చెప్పి మనవి చేస్తున్నాను. మరి అటువంటి అరాచక శక్తులు నేడు కూడా ఉన్నాయి. మరి వారికి వ్యతి రేకంగా దేశాన్ని ముందుకు తీసుకువోయే నాయకులు మాత్రం లేరు వారిని జ్ఞాపకం వేసుకొని, వారు చేపట్టిన కార్యక్రమాలను అన్నిటిని కూడా మనము భవిష్యత్తులో చేపట్టడం అవసరమని నేను భావిస్తున్నాను. ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ రాజీవ్‌గాంధీగారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తున్నాను

పంచదార, వాణిజ్యం, ఎగుమతులు ప్రోత్సాహ శాఖలమంత్రి (శ్రీ మహమ్మద్ జాని):– అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ మన నాయకుడు రాజీవ్‌గాంధీగారు భారతదేశాన్ని అఖండమైన, ఒకబలమైన భారతదేశముగా తీర్చిదిద్దాలనే ఆశయముతో దానిని సాధించడం కోసం కృషి చేశారు. అలాంటి బలమైన భారతదేశాన్ని ఏర్పాటు చేయాలని కలలు కన్నారు. అధ్యక్షా – తమకు తెలుసు, బలహీన మైన భారతదేశాన్ని చూసే శక్తులు మనదేశములో కూడా ఉన్నాయి. దేశం వెలుపల కూడా ఉన్నాయి. ఆ శక్తులు పన్నిన కుట్ర – రాజీవ్‌గాంధీ కనుక తిరిగి ఈ దేశానికి నాయకత్వం వహిస్తే ఒక నూతన, బలమైన భారతదేశం ఏర్పాటు అవుతుంది. సామ్రాజ్యవాద దేశాల యొక్క మోచేతి నీళ్లు త్రాగే భారతదేశం కాకుండా, అఖండ భారతదేశం ఏర్పాటు చేసే ప్రయత్నం రాజీవ్‌గాంధీ చేస్తాడు అని బలమైన భారతదేశాన్ని మూడలేని సామ్రాజ్యవాదులు పన్నిన కుట్ర ఈ ఎల్.టి.టి.ఇ.వారు చేసిన దారుణమైన చర్య అని నేను నిస్సంకోచముగా నమ్ముతున్నాను. అధ్యక్షా, తమకు తెలుసు – భారతదేశములో అనేక భాషలు మాట్లాడే ప్రజలు ఉన్నారు. అనేక జాతులు వారు ఉన్నారు, అనేక మతాలవారు ఉన్నారు, అనేక కులాల వారు ఉన్నారు. 84 కోట్ల భారతదేశ ప్రజలు ఒకే జాతిగా ఉండాలని కలలు కన్నారు. దాని నిర్మాణం కోసం కృషి చేసిన మహానాయకుడురాజీవ్‌గాంధీ అని నేను మనవి చేస్తున్నాను. ఈ దేశం సమైక్యంగా ఉండాలి, ఈ దేశం అఖండముగా ఉండాలనే ధ్యేయంతో తన సర్వస్వాన్ని అర్పించాడు రాజీవుడు అని నేను మనవి చేస్తున్నాను. అందుకే ఒక మీత్రుడు, కాస్త సాహిత్యపరుడు ఒక మాట అన్నాడు. రాజీవుడు జాతి సంజీవుడు. మానవజాతి రక్షణకు, ఈ జాతికే సమైక్యతా చిహ్నమని – అలాంటి నాయకున్ని మనము పోగొట్టుకోవడం, ఆ స్థానములో ఇంకొక నాయకుణ్ణి ఊహించడానికి కూడా మరి మనస్సు ఒప్పని అపరిస్థితి, ఆ గేప్ ఈ భారతదేశములో వదలి పెట్టడం జరిగింది. ఏది ఏమైనా ఆయన సమైక్య భారతదేశంయొక్క నిర్మాణం కోసం ఆశించాడు. ఆ ఆశయాన్ని ఆచరణలో చూపడంకోసం కాంగ్రెస్ వాదులే కాదు. అన్ని రాజకీయ పక్షాలు కలిసికట్టుగా పని చేసిననాడే నిజమైన నివాళులు రాజీవుడికి అందించినవారమని నేను ప్రగాఢంగా నమ్ముతూ వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢమైన సానుభూతిని తెలియజేస్తూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

పౌరసరఫరాల శాఖామంత్రి (శ్రీ పాలడుగు వెంకట్రావు):– అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన తీర్మానముతో ఏకీభవిస్తూ రాజీవ్‌గాంధీ మరణం, ఇందిరాగాంధీగారి

మరణం, మహాత్మాగాందీగారి మరణం గురు౦ వచ్చినప్పుడు ఒక భారత పౌరుడిగా తలవంచు కోవాలి అనిపిస్తోంది ప్రపంచంలో గర్వముగా తలెత్తుకొనే పరిస్థితి లేకుండా పోతోంది ముఖ్యంగా, ఎవర్నైతే ఈ దేశములో ఉన్న దురభిమానాలను అన్నిటిని పోగొట్టి జాతీయ విధానాన్ని మేల్కొలిపిన కుటుంబము వారు ఎవర్నైతే ఉన్నారో ఆ కుటుంబాన్నే వరుసగా మనము హత్యలు చేయడం జరుగుతోంది ఈ దేశములో· ప్రాంతీయతత్వాల నుంచి బయట పడి దేశ నాయకత్వాన్ని వేపట్టిన నెహ్రూగారు దేశములో మళ్ళా ప్రాంతీయవాదం చోటు చేసుకున్న దరిమిలానే ఇందిరాగాంధీగారు ఉత్పాదిన హత్యకు గురికావడం జరిగింది· అట్లాగే మళ్ళా ఒకవ్రాంతీయవాదం పెచ్చుపెరిగిన తరువాత మళ్ళా దక్షిణాదిన రాజీవ్‌గాంధీని పొట్టన పెట్టుకోవడం జరిగింది ఇక్కడ రాజకీయ పార్శ్వములుందు ఉన్న సమస్య మనము నాయకులకు నివాళుల అర్పించడం ఒక్కటే కాదు· నిజంగా ఈ దేశాన్ని మనము నెహ్రూగారు కోరుకున్న విధంగా, రాజీవ్‌గాంధీ కోరుకున్న విధముగా మనము అసలు నడప గలమా, ఈ దేశాన్ని తీర్చిదిద్దగలమా అనేది మనము ప్రశ్నించుకోవలసిన సమయం అసన్నమైంది ఒక కొత్త సమాజాన్ని నిర్మించడానికిపోయే ముందు మనము ఎదుర్కొనవలసిన సవాళ్ళను మనము ఎదుర్కోలేకుండా వాటికి తల వంచుతున్నాము అనిపిస్తోంది· ఒక సవాలు కాదు ప్రాంతీయతత్వాలు కాని, కులతత్వాలు కాని, మతతత్వాలు కాని, మనము ప్రతి చిన్న విషయానికి కూడా తల వంచుతున్నాము అనేది మనము ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకుంటే ఎవర్నైతే సర్వస్వాన్ని దేశానికి త్యాగం చేసి ఒక కొత్త సమాజాన్ని నిర్మించాలి కోరుకున్న మహనీయులు ఎవర్నైతే కోరుకున్నారో వారి అడుగుజాడల్లో నడిస్తే మనము ఎంతో కొంత మేలు చేసిన వారం అవుతాము· మనమందరం ఈరోజున ఒక పార్శ్వంగా కాదు· ఒక వ్యక్తిగా కాదు ఈ దేశములో నాయకత్వం తన్ను తాను చిన్నబుచ్చుకుంటూ ది, తన్ను తాను ప్రతి రోజూ కుంచించుకుపోయి కార్యక్రమాలు సాగుతున్నాయి ఆ మహనీయులు ఎవర్నైతే ఈ దేశం కోసం ఆత్మార్పణ చేశారో వారి అడుగు జాడల్లో మనము నడవాలి అన్నప్పుడు మనము చాలా విషయాలనుండి బయటపడి ఈ దేశాన్ని నిర్మించవలసిన అవసరం ఉందని తమ ద్వారా ఈ సభకు మనవి చేస్తున్నాను, వారి ఆత్మకు శాంతి కలగాలని, కోరుకొంటున్నాను వారి కుటుంబ సభ్యులైన సోనియాగాంధీ, ప్రియాంక, రాహుల్ గాంధీగార్లకు సానుభూతిని తెలియజేస్తున్నాను ఈ దేశం, ఈ జాతి – ఎవరు ఏ త్యాగాలుచేసినా వారిని ప్రేమనుచూపించే జాతి అని మనవి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను· జైహింద్·

డాక్టర్ జె· గీతారెడ్డి (గజ్వేల్) – అధ్యక్షా, ఈరోజు నేను ఈ శాసన సభలో నిలబడి మాట్లాడే అర్హతను తెచ్చుకొన్నానంటే అది రాజీవ్‌గాంధీగారి పుణ్యమే అంటాను ఒక శాసనసభ్యురాలిగానే కాకుండా మంత్రి పదవిని కూడా అనుభవించాను· ఇలా చెప్పడంలో అతిశయోక్తి ఏమీలేదు· అసలు నేను భారతదేశానికి తిరిగివచ్చింది ఆ కుటుంబంవారి ప్రోత్సాహంవల్లనే· 14 సంవత్సరాలపాటు నేను, నా భర్త విదేశాలలో ఉన్నాము మాకు ఈ దేశానికి రావాలన్న ఆలోచన లేకుండింది· కాని వారు మాకు ఎంతో ప్రోత్సాహాన్ని కల్పించి మమ్మల్ని తిరిగి స్వదేశానికి తీసుకువచ్చారు అలా స్వదేశానికి తీసుకువచ్చిన తరువాత ఈ దేశానికి సేవ చేసే భాగ్యాన్నికూడా ఆ కుటుంబం మాకు కల్పించింది· అందుకు

నేనూ, నా భర్తా ఎప్పుడూ వారికి ఋణపడి ఉంటాము అయితే మేము ఈ దేశానికి వస్తూనే మాకు ఒక చెడు అనుభవం ఎదుర్కొంది డాక్‌లో. అదేమిటంటే 14 సంవత్సరాలపాటు మేము కష్టపడి సమకూర్చుకొన్న సామాన్లుగానీ, ఇతర ఎక్విప్‌మెంట్స్‌గానీ పెట్టిన కంటెనర్‌ను ఇక్కడికి వచ్చి తెరిచిచూస్తే అందులో ఏమీలేకుండా ఉంది. స్వదేశానికి తిరిగివచ్చిన ఎవరికీ ఇలాంటి చేదు అనుభవం ఎదురుకాకూడదని నేను ప్రతిసారీ అంటుంటాను. పోర్ట్ ట్రస్ట్ అధారిటీస్, షిప్పింగ్ అథారిటీస్ మమ్మల్ని ఒక ఫుట్‌బాల్‌లా చేసి ఆడుకొన్నారు. ఇలాంటి ఎషయాలు ఆ పెద్ద మనిషికి (రాజీవ్‌గాంధీగారికి) ఎందుకు తెలపాలని స్వయంగా మేమే పోరాడాము. స్వదేసానికి తిరిగి వచ్చిన తరువాత అలా ఆరు నెలలపాటు పోరాడి, చివరకు విసిగిపోయి ఆయన దగ్గరకు వెడితే చాలా తొందరలో మాకు ఎక్స్‌గ్రేషియా పేమెంట్ ఇప్పించారు. అది గుర్తుతెచ్చుకొంటే ఇప్పటికీ కళ్లనీళ్ల పర్యంతం అవుతుంది. ఈ విషయం ఇప్పుడు ఎందుకు చెపుతున్నానంటే అలాంటి మనస్తత్వం కలిగిన వ్యక్తి రాజీవ్‌గాంధీ. అతను ఎప్పుడూ చిరునవ్వుతోఉండే వ్యక్తి. వారి కుటుంబానికి వీకర్ సెక్షన్స్ అంటే, బేక్‌వర్డ్ క్లాసెస్ అంటే, మహిళలు, యువకులు అంటే ఎంత ప్రేమో మనందరికీ తెలుసు. మీకు తెలుసు, మొన్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఆయన మహిళలు పోటీ చేస్తున్న ప్రతి నియోజక వర్గానికి వెళ్లి ప్రచారం చేశారు. ఉమ అనండి, జమున అనండి, చెన్నుపాటి విద్య అనండి, చివరికి వద్దు అని అన్నా వినకుండా చివరకు తమిళనాడులో శ్రీమతి మరగతం చంద్రశేఖర్ పోటీచేస్తున్న నియోజకవర్గానికి వెళ్లి అక్కడే తన ప్రాణాలను వదలివేశారు. ఈరోజు రాజకీయాలు ఎట్లా అయినాయి అంటే రాజకీయాలలో ఓట్లద్వారా బలాబలాలు తేల్చుకోకుండా – ఎవర్నైనా రాజకీయాలలో పైకివస్తుంటే వారిని చంపివేసే దుర్గతి మనకు పట్టింది అంటే అది ఎంతో సిగ్గుచేటుగా ఉంది. ఆయన పదవిలో ఉన్నా లేకపోయినా ఎప్పుడూ చిరునవ్వుతో ఉండే వ్యక్తి. పదవి లేకున్నా ప్రజలకు దూరంకాకుండా ఆయన "భారత్ దర్శన్" అంటూ ట్రెయిన్‌లో సెకండ్ క్లాస్‌లో ప్రయాణంచేసి భారతదేశంలో పర్యటించారు. అట్లాగే "సద్భావన యాత్ర" అంటూ మరొకమారు దేశమంతా పర్యటించారు. మన రాష్ట్రంలో స్నేకోన్ వచ్చినప్పుడు ఆయన ప్రధానమంత్రిగా లేరు. అయినా వారు రెండు మార్లు కోస్తా ప్రాంతానికి వచ్చి బాధితులను పరామర్శించారు. అలాంటి వ్యక్తి పైకి వస్తున్నారని చెప్పి దేశ విదేశాలలోని దుష్టశక్తులు ఏకమై ఆయన ప్రాణాలు బలిగొన్నాయి. నేను స్వదేశానికి తిరిగివచ్చి 8 సంవత్సరాలైంది. ఇంత త్వరలో వారి కుటుంబానికి సంతాపం తెలియజేసే దురదృష్టం నాకు కలుగుతుందని నేను కలలోకూడా ఊహించలేదు. నేను ఈ సభద్వారా, తమద్వారా వారి కుటుంబానికి నా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ, రాజీవ్‌గాంధీగారి ఆత్మకు శాంతి కలగాలని వాంఛిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ టి. వెంకయ్య (తాడికొండ):– అధ్యక్షా, ఈనాడు హుజ్యులు రాజీవ్‌గాంధీగారికి నివాళులు అర్పిస్తూ పెద్దలు ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ–ఇంతకుముందు మాట్లాడిన పెద్దలు చెప్పిన విషయాల దొలికిపోకుండా కొన్ని విషయాలు చెప్పదలచుకొన్నాను. ముఖ్యంగా మీకు మేము అండగా వున్నామని దేశంలోని దళితులను ఉద్దేశించి ఇందిరాగాంధీగారు, రాజీవ్‌గాంధీగారు చెప్పినప్పుడు దేశంలోని

హరిజనులు, గిరిజనులు, బలహీన వర్గాలవారు ఆత్మస్థయిర్యంతో మేముకూడా మనుషులమే, సంఘంలో మాకు కూడా కొన్ని హక్కులు ఉన్నాయని ముందుకు వచ్చిన సందర్భాలు ఉన్నాయి. ఇందిరాజీ వున్నప్పుడు హరిజనులపై అత్యాచారాలు జరిగితే సంఘంలో తాము అప్రతిష్ఠపాలవుతామని, తమకు శిక్షపడుతుందని అత్యాచారాలకు పాల్పడేవారు భయపడేవారు. రాజీవ్‌గాంధీగారి హయాంలో కూడా అలాంటి పరిస్థితే ఉండింది. ఆనాడు అనుకోనివిధంగా అక్కడక్కడా అత్యాచారాలు జరిగితే, నీరుకొండ, కారంచేడు గ్రామాలలో దళితులపై అత్యాచారాలు జరిగితే రాజీవ్‌గాంధీగారు స్వయంగా నీరుకొండకు వచ్చి బాధితులను పరామర్శించి వారికి కావలసిన సదుపాయాలు ఏర్పాటుచేసి, మనందరికీ మార్గదర్శకుడు అయ్యాడు. అలాంటి మహానుభావుడు ఈనాడు మన మధ్య లేకపోవడం చాలా దురదృష్టకరం. వారికి నివాళులు అర్పించే సందర్భంలో దళితులపట్ల, హరిజనుల పట్ల కాంగ్రెస్‌పార్టీ, కాంగ్రెస్ ప్రభుత్వాలూ చూపిస్తున్న ఆదరణగురించి చెప్పవలసిందే. కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు దళితులపట్ల ఆదరణ చూపినట్టుగా మరే పార్టీకూడా చూపలేదు. ఈనాడు కాంగ్రెస్ పార్టీని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని విమర్శించే పెద్దలే – వారు అధికారంలో వుండగా దళితులపై అత్యాచారాలు జరిగితే చేసిందేమిటని ప్రశ్నించవలసిన అవసరం ఉంది. ఆనాడు తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్నప్పుడు కారంచేడులో అత్యాచారాలు జరిగితే ఆ పార్టీవారు ఈనాడు చెప్పే నీతుల్ని ఆనాడు ఎందుకు ఆచరించలేదనే ప్రశ్న ఉత్పన్నం అవుతుంది. ఇది ఎందుకు చెపుతున్నానంటే ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం దళితుల సంక్షేమానికి కృషిచేస్తోంది. ఈనాడు చుండూరులో మారణకాండ జరిగితే ముఖ్యమంత్రిగారు స్పందించి వారికి కావలసిన సదుపాయాలు ఏర్పాటుచేశారు. అయినా ఇంకా వారికి సదుపాయాలు ఏర్పాటుచేయవలసివుంది. వారి డిమాండ్లను ముఖ్యమంత్రిగారు తీర్చాలని కోరుతున్నాను. దళితులపై అత్యాచారాలు జరిపినవారిని, వారు ఎంత పెద్దవారైనాసరే, వారిని శిక్షించాలని కోరుతున్నాను. ఇకపోతే రాజీవ్‌గాంధీగారికి ఉన్న విజన్ ఈ దేశంలో మరే నాయకుడికి కూడా లేదని మనవి చేస్తున్నాను. మళ్లీ నాకు అవకాశం రాదేమోనన్న ఉద్దేశంతో ఇప్పుడే నేను ముఖ్యమంత్రిగారికి మనవి చేసేది ఏమిటంటే చుండూరులో జరిగిన హత్యాకాండకు బాధ్యులైనవారిని వెంటనే అరెస్టుచేయడం, ఇక అక్కడి డివిజన్‌లోని పోలీసువారు పరిస్థితిని అదుపుచేయడంలో ఘోరంగా విఫలమయ్యారు కాబట్టి అక్కడి సబ్–ఇన్‌స్పెక్టర్‌ను, సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌ను కూడా అరెస్టుచేసి, బాధ్యులైన పోలీస్ ఆఫీసర్లను వెంటనే సస్పెండ్ చేయవలసిన అవసరం ఉంది. అక్కడ న్యాయం కోసం పాటుపడే అవకాశాన్ని మనం కలిగించాలి. స్పెషల్ కోర్టుల గురించి ముఖ్యమంత్రిగారు ఎనౌన్సు చేశారు. వారు ఎనౌన్సు చేసినటువంటివి కాకుండా మిగిలినవి కూడా ఆలోచన చేయాలి. వారు సాంఘికంగా, ఇంతకుముందు వారు ఏవిధంగా ఉండేవారో, సాంఘిక బహిష్కారం లేకుండా ప్రతిపల్లెలో, హరిజనవాడలో, వారికి కావలసిన సదుపాయాలు చేయాలనేటటువంటి ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని మీద్వారా ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను. ఇకపోతే, స్పెషల్ కోర్టులలో విచారణ చేసేప్పుడు వారికి తగినటువంటి న్యాయం, అంతే శ్రద్ధ తీసుకుంటారని భావిస్తున్నాను. రాజీవ్‌గాంధీయొక్క ఆత్మశాంతికి భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి సంతాప సానుభూతులు తెలియచేస్తూ పెద్దలు చెప్పుకున్నారు – నాకు ఏమి అనిపిస్తున్నదంటే, ఆయనపోతే మనందరికి సానుభూతి ఎవరు

చెప్పాలనే ఆలోచన కలుగుతుంది. మనందరం కూడా వారి కుటుంబంలో భాగస్థులుగా విచారించి, వారి కుటుంబాన్ని ఏవిధంగా రక్షించుకోవాలో మనం ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి (వినుకొండ):- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాపతీర్మానాన్ని సమర్థిస్తూ బలపరుస్తూ ఉన్నాను. ఈ రోజున అందరు చాలా ఎమోషనల్ అయిందని భావిస్తున్నారు. కాని, భారతదేశ మాజీప్రధాని, ఆయన బ్రతికి ఉంటే, యీరోజున మన ప్రధానిగా ఉండేవారు. మన దురదృష్టంకొద్దీ, ఆయన లేకపోవడం యీసభలో, కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చినటువంటి యీసభలో ఆయన గురించి సానుభూతిగా మాట్లాడడంచాలా దురదృష్టకరమని నేను భావిస్తున్నాను. దయచేసి, తోటి శాసనసభ్యులు ఎవరు మాట్లాడినా మీరు అవకాశం ఇవ్వండి. ఎందుకనంటే, చాలా రోజుల తరువాత మన సభ సమావేశమైనప్పుడు మనం ఆ నాయకుడికి బహుశ: మనం ఇచ్చే వివరి సానుభూతి తీర్మానం ఇదే కావచ్చు. మనం ఎప్పుడూ బయట గుర్తు చేసుకుంటూ ఉండవచ్చు. మాట్లాడవచ్చు, కాని యీ గౌరవమైన సభద్వారా ఆయన పేరును గౌరవంతో వందలాదిమంది గుర్తు చేసుకోవడం జరుగుతోంది. ఆయనయొక్క ఆశీర్వాదంతో, ప్రోత్సాహంతో, గెలిచినా, మేము ఈనాడు యీ హోదాలో ఉన్నా, ఇక్కడికి వచ్చినా, మాట్లాడుతున్నా కూడా అది ఆయన పుణ్యమేనని భావిస్తున్నాను. ఆయన అభిమానులు, కార్యకర్తలు, ఒకదేశంలో ఒక కుటుంబం మీద ఉన్న ప్రేమతో, ఈ రాష్ట్ర భవిష్యత్తుకోసం మమ్మల్ని గెలిపించారు. శ్రీమతి ఇందిరాగాంధీ ఆత్మశాంతి కోసం, రాజీవ్‌గాంధీ నాయకత్వంలో యీ రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చింది అని కూడా మనవి చేస్తున్నాను. ఇక్కడ మన ముఖ్యమంత్రిగారు ఎప్పుడూ చెప్పుతుంటారు ఒక విషయం – ఎందుకంటే, విధి ఎంత విచిత్రంగా ఉంటుందో ఒకసారి గమనించండి 24 గంటల్లో విచిత్రం జరిగిపోయింది. ఈ సాయంత్రం ముఖ్యమంత్రిగారు ఆయన వెంట నవ్వుతూ ప్రయాణం చేస్తే 24 గంటల్లో ప్రాణాలతోఉన్న రాజీవ్‌గాంధీ, నవ్వుతూ, మాట్లాడుతూ ఉండే సమయంలో రాజీవ్‌గాంధీ దేహాన్ని చూడలేని పరిస్థితి, సగం కాలిన శరీరాన్ని ఒక బాక్సులో తీసుకొని రావడం, దానితో ప్రయాణించడం ముఖ్యమంత్రిగారికి కలిగింది. ఆయనతోపాటు చివరివరకు ప్రయాణించిన దురదృష్టవంతులు. అలాగే, పి.సి.సి. అధ్యక్షులు, హనుమంతరావు, "హనుమంతు" అని పిలిపించుకోని దురదృష్టవంతులు. ఆయనకు ఏర్‌పోర్టులో ఎంతో సంతోషంగా స్వాగతం చెప్పే మనం ఈనాడు ఆయనలేకుండా, ఆయన గురించి మాట్లాడవలసి రావడం, ఇంతకన్నా దురదృష్టం జీవితంలో మరి ఉండదని చెప్పి భావిస్తున్నాను. రాజీవ్‌గాంధీ పదవీ వ్యామోహంతో రాజకీయాల్లోకి రాలేదని మీకు తెలుసు. రాజీవ్‌గాంధీ ఎలా రాజకీయాల్లోకి వచ్చిన సంఘటన మీకు తెలుసు. బాల్యంలో తల్లిని పోగొట్టుకున్న ఇందిరాగాంధీ, వయస్సులో భర్తను పోగొట్టుకున్న ఇందిరాగాంధీ, రాజకీయం నేర్చుకుంటుండగా తండ్రిని పోగొట్టుకున్న ఇందిరాగాంధీ, వృద్ధాప్యంలో చిన్న కుమారుని పోగొట్టుకున్న ఇందిరాగాంధీ అప్పుడు అటువంటి పరిస్థితుల్లో రాజీవ్‌గాంధీ రాజకీయాల్లోకి ప్రవేశించారు. ఆయన

ఎం.పి.గా సభలో ఉండగా, 30 తుపాకి గుళ్లకు తల్లి గుర్నెందని చెప్పితే కళ్లనిండా, గుండెనిండా దిగులుతో ఉన్న రాజీవ్‌గాంధీని నేను మొట్టమొదటిసారిగా చూశాను. అప్పటి వరకు నేను చూడలేదు. ఇందిరాగాంధీ మరణం, ఇందిరాగాంధీ త్యాగానికి కాంగ్రెస్ పార్టీలోకి చేరాలనే ఉద్దేశ్యంతో నేను తిరుపతిబోర్డు మెంబరుగా ఉన్నప్పుడు పెద్దలు, గౌరవనీయులు రాజీవ్‌గాంధి ప్రోత్సహించడం జరిగింది ఆనాడు 1985లో. ఆనాడు ఆయన పార్టీలోకి నన్ను ఆహ్వానించడం నేను చేరడం జరిగింది. ఎందుకు చెప్పుతున్నానంటే, ఇవాళ మనం రాజీవ్‌గాంధీకి సంతాపసానుభూతిని తెలియచేస్తున్నాము. శ్రీ టి. వెంకయ్య చెప్పినట్లు, మనకు ఎవరు చెప్పుతారు? రాజీవ్‌గాంధీపేరుతో పార్టీని బ్రతికించుకుంటూ రాజీవ్‌గాంధీ దీనికోసం మరణించారో ఒకసారి ఆలోచిస్తే, ఆ కుటుంబం యావత్తూ, ముత్తాతల నుంచి దేశంకోసం వారి ఆస్థిని, బంగాళాలను, అలహాబాదులో త్యాగం చేసి నందుకు మరణించవలసి వచ్చిందా? జవహర్‌లాల్ నెహ్రూ నాగార్జునసాగర్ ప్రాజెక్టును కట్టి, భారతదేశ ప్రధానిగా, ప్రపంచ శాంతిదూతగా పేరు తెచ్చుకున్న మనుమనిగా, నా చివరి రక్తపు బొట్టువరకు నా జీవితాన్ని దేశం కోసం అంకితం చేస్తాను అన్నందుకా ఆమెను పొట్టన పెట్టుకున్నారా? ఆయన ప్రాణాలు ఎందుకు తీయాల్సి వచ్చింది? లేక భారత ప్రధానిగా, 400 సీట్లు తెచ్చుకుని, అలీన దేశాల అధ్యక్షులుగా, ప్రపంచ దేశాలు ఆహ్వానించడం, ఈ దేశం సమైక్యంగా ఉండాలని కోరడం, విదేశాలలో సత్సంబంధాలు ఆలోచించినందుకా రాజీవ్‌గాంధీ ప్రాణాలు తీయడం, జవహర్ రోజ్‌గార్ యోజన పెట్టి, గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు ఉండాలని ఆలోచన చేసినందుకా రాజీవ్‌గాంధీ ప్రాణాలు అర్పించారా ఒకసారి ఆలోచించండి? ఇది అంతాకూడా యీ హత్యకు కారకులు ఎవరు అయినా సరే వారిని శిక్షించాలి. జవహర్‌లాల్ నెహ్రూ మరణించినప్పుడు శ్రీమతి ఇందిరాగాంధీ, సంజయ్‌గాంధి, రాజీవ్‌గాంధి యొక్క కళ్లను తుడిచింది. ఇందిరాగాంధి చనిపోయినప్పుడు రాహుల్‌గాంధి, ప్రియాంక కళ్లను రాజీవ్‌గాంధి తుడిచారు. కాని, రాజీవ్‌గాంధి చనిపోయినప్పుడు సోనియాగాంధీ కన్నీరు తుడిచారు. ఎంత హృదయవిదారకమైన విషయం. ఇవాళ రాజీవ్‌గాంధీ పేరుతో రాష్ట్రంలో పరిపాలన చేస్తున్నాము. రాజీవ్‌గాంధీగారి యొక్క ఆశయాలకు అనుగుణంగా,ఆయన క్రమశిక్షణను గౌరవించాలి. రాజీవ్‌గాంధి ఆశయాలకు అనుగుణంగా పేదవారికోసం, మహిళల కొరకు 3.4 కృషిచేయాలని ఆశిస్తున్నాను. రాజీవ్‌గాంధీగారి కుటుంబానికి సంతాపం తెలియజేస్తూ, మ. రాజీవ్‌గాంధీగారికి నివాళులు అర్పిస్తూ, వారి అడుగుజాడలలో ప్రతీ ఒక్కరూ నడవాలని కోరుతూ నాకే అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలతో, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ (డోర్నకల్):- అధ్యక్షా, ఈ రోజున రాజీవ్‌గాంధీ సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టవలసి రావడం ఎంతో దురదృష్టకరమైన విషయం. ప్రపంచంలోనే గొప్ప ప్రజాదరణ గల నాయకుడు, కోట్లాది బడుగువర్గాల వారి ఆశాజ్యోతి, నేడో, రేపో ప్రధానమంత్రి అవుతారు అనుకునే సమయంలో, ఈ రకంగా స్త్రీరూపంలో రక్కసి అతి పైశాచికంగా చంపడం ఎంతో దారుణం. ఈ రోజున మనం రాజీవ్‌గాంధీకి నివాళులు అర్పిస్తున్నాము. నిజమైన నివాళులు అర్పించాలంటే, ప్రజలకు, కాంగ్రెస్ పార్టీకి అయన ఏ కార్యక్రమాలను ఇచ్చారో, ఏ ఆశయాలుచెప్పారో, వాటిని

తూచా తప్పకుండా పాటించి, అమలుచేసి – ఆ రూపంగా రాజీవ్‌గాంధీకి నివాళులు అర్పించవలసిన అవసరం ఉందని నేను భావిస్తున్నాను. ఈ దేశంలోని బడుగు వర్గాలు, హరిజనులు, గిరిజనులు, ఇతర వెనుకబడిన వర్గాల వారు రాజీవ్‌గాంధీ పోయిన తరువాత "మాకు నిజంగా ఎవరు దిక్కు, మమ్మల్ని మాసే నాయకుడు ఎవరు, మా గురించి ఆలోచించే నాయకుడు ఎవరు" అని వారి మనసులో ఉన్న ప్రశ్న. రాజీవ్‌గాంధీగారు గతంలో హరిజనుల మీద ఆంధ్రప్రదేశ్‌లో దారుణం జరిగిన సందర్భాలలో వెంటనే వచ్చి, ఆ ప్రాంతాల్ని సందర్శించి 'నేను మీకు అండగా ఉన్నాను. మీ ఇబ్బందులు తెలుసుకుని, మీ గురించి ఆలోచిస్తాను' అని చెప్పిన సందర్భం ఉంది. మరి ఈ రోజున దేశ నాయకులు ఎవరూ కూడా వచ్చిన సందర్భం లేదు. రాజీవ్‌గాంధీకి నిజంగా నివాళులు అర్పించడం అంటే వారి కార్యక్రమాలను అమలుచేయాలి. ఎన్నికల మేనిఫెస్టో చూడండి. "దేశంలో ఉండే నిరుద్యోగులకు సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఇస్తాము" అని ఉంది. దానిని మనం అమలుచేయాలి. అట్లాగే '100 రోజులలో ధరలు తగ్గిస్తాము' అన్నారు. దీనిని అమలు చేయవలసిన అవసరం ఉంది. వారి ఆశయాలను అమలు చేయవలసిన బాధ్యత ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మీదా, మనందరి మీదా ఉంది. వారి అడుగుజాడలలో మనం నడవాలి. సమైక్యంగా ఉండవలసిన అవసరం ఉంది. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియచేస్తూ, వారికి నివాళులు అర్పిస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జె. చిత్తరంజన్ దాస్ (వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ మంత్రి):– అధ్యక్షా, మన దేశ మాజీ ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ మరణం పట్ల సానుభూతి తీర్మానంలో మాట్లాడవలసి వస్తుందని నేను ఎన్నడూ కూడా అనుకోలేదు. ఈ దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనీ, దేశ సమైక్యత, సమగ్రతలను కాపాడాలనీ, శాంతి భద్రతలను కాపాడాలనే ఉద్దేశంతో దేశ ప్రధానిగా ఆయన చేసిన ఎన్నో కార్యక్రమాలకు ఈ రోజు ఆయన తన ప్రాణాన్ని అడ్డుపెట్టుకోవలసి వచ్చింది. తోటి శాసనసభ్యులు చెప్పినట్లు, ఈ దేశంలో ఇందిరాగాంధీ కానీ, రాజీవ్‌గాంధీ కానీ ఈ దేశ ప్రజలకు సుఖవంతమైన జీవితాన్ని ఇవ్వాలని, గ్రామీణ ప్రాంతాల ప్రజలందరి స్థితిగతులను మెరుగుపరచాలని సామాజికంగా, ఆర్థికంగా, విద్యావిషయకంగా చాలా కార్యక్రమాలను చేపట్టారు. వారి నాయకత్వంలో చాలా మంది బలహీన వర్గాలవారు ఉన్నత స్థితికి వచ్చారు. ఈ దేశంలోని హరిజనులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాల వారందరికీ, అన్ని మతాలు, అన్ని కులాల వారికీ ఈ రోజున కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని చాటి చెప్పింది, వారు తీసుకున్న నిదాంతాలు, వారు తీసుకున్న కార్యక్రమాలు అని గుర్తు చేస్తున్నాను. మారుమూల ప్రాంతాలలో ఉండే పేదలను, హరిజనులను, గిరిజనులను, వెనుకబడిన వర్గాలవారిని ఉన్నత స్థితికి తెచ్చారు. విద్యావిషయకంగా, ఆర్థికంగా, సామాజికంగా పైకి తేవడానికి కృషిచేశారు. ఇందులో భాగంగా ముఖ్యమంత్రులుగా, కేంద్రమంత్రులుగా ఉన్నత పదవులలోకి తెచ్చారు. వారు కూడా ఉన్నత పదవులకు రావాలి, వారు కూడా ఈ దేశంలో భాగస్వాములు అని చెప్పింది వీరే. రాజీవ్‌గాంధీ చనిపోయినప్పుడు బాధపడినట్లుగా ఈ దేశంలో ఏ నాయకులు చనిపోయినా బాధపడలేదు. మారుమూల గ్రామాలలో స్వేతం పిల్లలు, పెద్దలు, స్త్రీలు–అందరూ కూడా రాజీవ్‌గాంధీగారు చనిపోయినప్పుడు ఏడ్చారు.

అటువంటి వ్యక్తి, అందరి హృదయాలలో చోటు చేసుకున్న వ్యక్తి. అంతటి మహోన్నతుడు తిరిగి ఈదేశంలో పుడతారా లేదా అనే ఆలోచన వస్తుంది. దేశ ప్రజలకు, బలహీన వర్గాల వారికి ఆధారంగా గల వ్యక్తి, ఈ దేశ సమగ్రతను కాపాడగలిగే వ్యక్తిఅయిన రాజీవ్‌గాంధీని పోగొట్టుకోవడం మన దురదృష్టం. వారు పోయారు. మళ్లీ వారు మనకి రారు. వారు మిగిల్చిన సిద్ధాంతాలు, వారుఉన్నప్పుడు ఈ దేశానికి చేయాలని కలలుకన్న కార్యక్రమాలను అమలుచేయవలసిన బాధ్యత మనమీద ఉంది. ఈదేశంలో ఎవరు పదవిలో ఉన్నప్పటికీ, ఆ పదవికి వారు న్యాయం చేయాలి. పదవులలో గల వ్యక్తులు ఈదేశ ప్రజలను, శాంతి భద్రతలను, సమైక్యతను, సమగ్రతను దృష్టిలో పెట్టుకోవాలి. "తాను చనిపోయినా బాధ లేదు, తనకంటే దేశ సమగ్రత ముఖ్యము" అని చాటిచెప్పిన రాజీవ్‌గాంధీ లక్ష్యాన్ని మరం ఆచరణకు తీసుకురావాలి. ఆయన చేత అభినందించబడిన వ్యక్తులలో నేను కూడా ఒకడిని. గత ఎన్నికలలో ఆనాటి ముఖ్యమంత్రిగారితో పోటీ చేశాను. కల్వకుర్తిలో ఎన్నికల సందర్భంగా జరిగిన బహిరంగ సభలో వారు చెప్పారు. "నీవు ఓడిపోయినా ఫరవాలేదు, నీ ధైర్యానికి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్‌కు అభినందిస్తున్నాను' అన్నారు. అటువంటి వ్యక్తి నాముందు వెళ్లిపోయారు అనే బాధను నేను మరచి పోలేను. ఆయన ఆత్మశాంతికిగాను ఆయన ఆశయాలకు మనంకూడా కట్టుబడి ఉండాలనీ, ఏ ఆశయాలతో వారు ప్రాణాలు పోగొట్టుకున్నారో, ఆ ఆశయాలకు కట్టుబడి ఉంటాను అని మరొకసారి చెబుతూ, వారి ఆత్మకు శాంతి కలగాలనీ, వారి కుటుంబానికి సానుభూతిని వ్యక్తం చేస్తూ, నాకీ అవకాశం కలిగి నందుకు కృతజ్ఞతలతో, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ. సుభాష్ చంద్రబోస్ (భీమవరం):- అధ్యక్షా, స్వర్గీయ రాజీవ్‌గాంధీ మృతిపై సంతాప తీర్మానాన్ని సమర్థిస్తూ, ఒకటి, రెండు విషయాలు మాత్రం గుర్తు చేస్తాను. ఒక సందర్భంలో ఆయన రాజకీయాలకు రారాదు అనుకున్నప్పుడు తప్పకుండా రావాలి అని ప్రోత్సహించినవారిలో ఒకడిని. ఈనాడు రాజీవ్‌గాంధీని ఎందుకు రాజకీయాలలోకి తెచ్చామా అనే బాధ మనసులో ఉంది. అతను ప్రధానమంత్రి అయిన పరిస్థితి మనందరకూ తెలుసు. స్వర్గీయ ఇందిరాగాంధీ మరణం తరువాత, అంత బాధలో కూడా, తల్లిని చంపారే అనే బాధ ఉన్నప్పటికీ ఆయన అన్న మాటలు నాకు బాగా గుర్తు ఉన్నాయి. 'ఇస్‌కా బదలా మనాహై' అనే సరికి – బదలా అంటే వాళ్ల ఉద్దేశ్యంలో మళ్లీ దానిని తిరిగి మనం ప్రతీకారం తీర్చుకోవాలని అనుకున్నారు – ప్రేమే సే, త్యాగ్‌సే, ప్రేమతో, త్యాగంతో మనం బదలా తీసుకోగలమన్నారు. ఎవళ్లు తప్పుచేసినా, వారిని మనం కలుపుకుని పోయినప్పుడే, వారిని మనలో కలుపుకున్నప్పుడే బదలా అని చెప్పడం జరిగింది. పర్సనల్ విషయాలు ఒకటి, రెండు చెబుతాను. ప్రపంచ యాత్ర ఆయన బయలుదేరి వెళ్లినప్పుడు మొట్టమొదటిసారిగా న్యూయార్క్‌లో జరిగిన ప్రెస్ క్లబ్‌లో వారిని ఒక ప్రశ్న అడిగారు. మీరు లెఫ్టిస్టులా రైటిస్టులా అని ప్రశ్నించగా "Are you bending towards left or right? అని ప్రశ్నించినపుడు Neither I bend towards right or left, I am straight forward and I stand on my legs. This is my attitude." అని ఆయన చెప్పడం జరిగింది. ఇంకొక ప్రశ్న అడిగారు. మీకు మాస్కో ఇష్టమా, వాషింగ్టన్ ఇష్టమా అని అడిగినప్పుడు నాకు ఢిల్లీ బాగుంది అన్నారు.

పేపర్స్‌లో చదివే ఉంటారు. ఈడేకం మీద ఉన్న గౌరవం కోసం కానీ, దేశ ప్రతిష్ఠంలకోసం ఒక నిర్ణయం తీసుకుంటే, ఆ నిర్ణయం ఎంత కఠినమైనదైనా ఆ నిర్ణయానికి కట్టుబడి ఉండేవారు. ఆయన పరిస్థితి అది

ఈరోజున దీనికి సంబంధంఉన్నా, లేకపోయినా, మండూరులో జరిగిన హత్యాకాండ గురించి మనం అంతా ఏకగ్రీవంగా అది అన్యాయమని తెలియజేయడం జరిగింది. ఈ కులాలూ, మతాలూ, ఈపరిస్థితులు ఎట్లా వస్తున్నాయా అని మనం ఆలోచించుకున్నప్పుడు రాజీవ్‌గాంధీగారితో ఒకసారి మేము పర్సనల్‌గా, స్నేహితులుగా మాట్లాడుకున్నప్పుడు, ఆయన అన్నమాట నాకు ఇప్పటికీ జ్ఞాపకం – నాదే కులం? నాదే మతం అనీ, నా పిల్లల మతం, కులం గురించి కానీ నీవు చెప్పగలవా? ఆ ప్రశ్న అడిగింది ఆ మహానీయుడు ఒక్కడే. నేను భారతీయుడను అని తప్ప, నాది ఫలానా కులం, నాది ఫలానా మతం అని ఆయన ఎప్పుడూ చెప్పడం జరగలేదు. మండూరులో జరిగిన సంఘటన పిన్నా, పెద్దా బేధం లేకుండా, ప్రధానమంత్రి దగ్గరనుంచీ అందరూ కూడా, అది ఏ పార్టీ వారైనా, ఏ మతం వారైనా సరే దీనిని తీవ్రంగా ఖండించవలసిన అవసరం ఉంది.

శ్రీ మహ్మద్ షబ్బీర్:– జనాబ్ డిప్టీ స్పీకర్ సాహబ్. హమారే హర్‌దిల్‌అజీజ్ గరీబోంకే లీడర్ మిస్టర్ రాజీవ్‌గాంధీ కే ఇంతకాల్ పర్ గహరే రంజ్ ఔర్ గమ్ కా ఇజ్‌హార్ కర్‌తా హూఁ. రాజీవ్‌గాంధీ కా కత్ల్ సారీ దునియా కే ఇన్‌సానియత్ కా కత్ల్ హై. రాజీవ్ గాంధీ హిందూస్తాన్ మేఁ హీ నహీఁ బల్కి సారీ దునియామేఁ అమన్ ఔర్ ఖుషహాలీ కే లియే సర్‌గర్మ్ ఔర్ తూమీ యేక్‌జెహతీ కే లియే అప్నీ జిందగీ వఖ్ఫ్ కర్‌దీయే థే. రాజీవ్ గాంధీ గుజిష్తా సాల్ జబ్ హిందూస్తాన్ మేఁ మందర్ ఔర్ మస్జిద్ కా ఝగడా షురూ హువా ఉస్ వఖ్త్ హిందూస్తాన్ కే ముస్లిమ్ ఖౌఫ్ సే లర్‌జ్ రహే థే. ఉస్‌వఖ్త్ రాజీవ్‌గాంధీ నే సారే హిందూస్తాన్ మేఁ కియా ఔర్ ఉస్‌వఖ్త్ హిందూస్తాన్ కే సారే ముస్లిమోఁ కో ఎతమినాన్ దిలాయా ఔర్ ఉన్‌హోఁ నే కహా కి రాజీవ్‌గాంధీ ఆప్ కే సాథ్ హై. ఐసే లీడర్ ఆజ్ అప్నే దర్మియాన్ మేఁ నహీఁ రహే. రాజీవ్‌గాంధీ మర్‌కర్ భీ జిందోఁ మేఁ అప్నా నామ్ షామిల్ కర్‌లియే హైఁ. జబ్ తక్ దునియా మేఁ చాంద్ ఔర్ సూరజ్ చమ్‌కతా రహేగా ఉన్ కా నామ్ జిందా రహేగా. మేఁ హమారే లీడర్ కే లియే మగ్‌ఫిరత్ కీ దుఆ కర్‌తా హూఁ ఔర్ ఉన్ కే గమ్‌జదా అఫ్‌రాద్ ఖాందాన్ కే సాథ్ మేరీ హమ్‌దర్‌దియాఁ వాబస్తా కర్‌తా హూఁ.

ఆఖరి క్షణంలో ఆయన అన్న మాటలు ఒక్కసారి మీకు చెప్పాలి. 17వ తేదీన రాజమండ్రిలో ఆయనా, ముఖ్యమంత్రిగారూ, హనుమంతరావుగారూ, నేనూ, జగదీశదేశాయ్ అందరం కలసి వస్తూండగా, మిగతా వారు వెళ్లిపోయిన తరువాత నేను ఒక్కడినే ఉన్నప్పుడు, సుభాష్ 20వ తేదీన నీవు విశాఖపట్నం వస్తున్నావా అన్నారు. నేను స్వేరింగ్ రోజున వస్తాను అని చెప్పాను. కానీ ఆఖరికి స్వేరిన్‌సెరమనీకి కాకుండా ఆయన అంతిమ యాత్రకు వెళ్లవలసి వచ్చింది. అటువంటి దురదృష్టవంతుడ్ని నేను. ఆయన చిరునవ్వు ఎప్పుడూ జీవితంలో మర్చిపోలేని చిరునవ్వు. ఆయన ఎప్పుడు మాట్లాడినా, ఎవరు మాట్లాడినా, ఎంత టెన్షన్‌లో ఉన్నా ఆయన రూములో నుంచీ అందరూ శాంతంగా బయటకు వచ్చేవారు. ఆయన నవ్వు అంత ఆత్మీయతతో కూడినది. ఆయన మరణించారను కోవడం ఈ రోజుకూ నమ్మలేని పరిస్థితి. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటు [illegible]

తెలియజేయాలి. ఈ దేశం కోసం త్యాగంచేసిన వారిలో ఇందిరాగాంధీగారూ, రాజీవ్‌గాంధీగారూ, సంజయ్‌గాంధీగారూ ఉన్నారు. వారికి ఏ పార్టీలో వారయినా, ఏ మతంలో వారయినా, ఏ సంఘంలో ఉన్న వారయినా వారి ఆత్మకు శాంతి కలగాలనీ, వారి కుటుంబానికి మన సంతాపం తెలియపరచాలనీ కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

Sri K.R. Suresh Reddy (Balakonda):- Mr. Deputy Speaker, sir, I express my deep sorrow over the demise of our leader Sri Rajeev Gandhi. Sri Rajeev Gandhi was too young to become a martyer. We all know that in the year 1984, after the assasinatioin of Madam Indira Gandhi, the world looked towards India - whether India will remain united or break-up. But, at this juncture, historically, Sri Rajeev Gandhi received a kind of a mandate from the people and followed several policies for the betterment of our country. India became a major force during his tenure. He was a force behind other non-aligned countries and other Commonwealth Organisations.

Today, the only way that we can offer our condolences to Sri Rajeev Gandhi is by living up to his ideals. I also request and appeal the Government to start programmes which are dearer to Sri Rajeev Gandhi and name them.

Now, through you, Sir, I offer my condolences to Sri Rajeev Gandhi's family.

శ్రీ పి. సుధీర్‌కుమార్ (మలక్‌పేట):- అధ్యక్షా, శ్రీ రాజీవ్‌గాంధీ దారుణహత్యపట్ల ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. శ్రీ రాజీవ్‌గాంధీగారు మా యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా వున్నప్పుడు ఆయనతోటి మేము ఎంతో దగ్గరగా మెలగడం జరిగింది. 21 సంవత్సరములువున్న ఓటు హక్కు వయో పరిమితిని 18 సంవత్సరములకు తగ్గించడం జరిగింది. ఈ దేశంలో రాజకీయంగా ఏ పార్టీ కానీ, ఏ నాయకుడు కానీ చేయని ఈ పనిని శ్రీ రాజీవ్‌గాంధీ చేసి కావాలని యువకుల మీద బాధ్యత పెట్టినారు. అదేవిధంగా నిరుద్యోగ సమస్యను గురించి ఆలోచించి జవహర్ రోజ్‌గార్ యోజన పథకాన్ని ప్రవేశపెట్టిన ఇలాంటి నాయకుడు దేశానికి నాయకుడే కాదు. యావత్ ప్రపంచానికి నాయకుడుగా వెలుగొందిన రాజీవ్‌గాంధీగారు లేనందుకు నేను దు:ఖిస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులు శ్రీమతి సోనియాగాంధీకి, రాహుల్‌గాంధీకి, ప్రియాంకకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ డి. నరసింగరావు(సికిందరాబాదు):- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన ఈ తీర్మానాన్ని బలపరుస్తున్నాను. రాజీవ్‌గాంధీ చేసిన సేవలు మన భారతదేశానికే గాకుండా యావత్ ప్రపంచానికి తెలిసిన సంగతే. జవహర్‌లాల్ నెహ్రూగారు ప్రధానమంత్రిగా 17 సంవత్సరాలు చేసిన సేవ, అలాగే ఇందిరాగాంధీ 15 సంవత్సరాలు చేసిన సేవ, అలాగే రాజీవ్‌గాంధీ చేసిన సేవ, మనదేశం పేరుప్రతిష్ఠలు గాంచడానికి కారకులైన ఇలాంటి నాయకుడు లేనందుకు మనదేశానికి ఎంతో లోటు ఏర్పడింది. శ్రీ రాజీవ్‌గాంధీ ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ. రాంబాబు (రేపల్లె):- అధ్యక్షా, గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు రాజీవ్‌గాంధీ దారుణహత్య మీద ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను. నిజానికి దివంగత రాజీవ్‌గాంధీ రాజకీయ నాయకుడు కావాలని కోరుకోలేదు. వారు రాజకీయ నాయకుడు కానే కాదు. ఒక ఉన్నతమైన రాజకీయ కుటుంబంలో పెట్టి పైలెట్‌గానే అతని జీవితాన్ని గడపాలని నిర్ణయించుకున్న రాజీవ్‌గాంధీగారు ఇందిరాగాంధీ మరణం తరువాత పరిస్థితుల ప్రభావంవలన, భారత ప్రజల కోరికమేరకు రాజకీయాలలో ప్రవేశించి ప్రధానమంత్రి అయ్యారు. ఏమాత్రం రాజకీయంగా అనుభవం లేని వ్యక్తి భారత దేశానికి ప్రధానమంత్రి అయ్యారు. ఏ విధంగా భారతదేశాన్ని పరిపాలిస్తారని ప్రపంచంలోని మేధావులందరు ఆతురతతో ఎదురుచూస్తున్న రోజులలో అయిదు సంవత్సరాలు ఈ భారత దేశాన్ని సుస్థిరంగా పరిపాలించి, ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చి ప్రపంచంలోని మేధావులందరిని ఆశ్చర్యంలో ముంచెత్తారు. మరల అధికారం కోల్పోయి ప్రతిపక్ష నాయకుడిగా వుండి, ఒకసారి అధికారం, ఒకసారి అనధికారం చవిచూచి మరల ప్రధానమంత్రి కావలసిన తరుణంలో దారుణంగా హత్య గావింపబడ్డారు. నెహ్రూగారి కుటుంబంలో జవహర్‌లాల్ నెహ్రూగారు, ఆ తరువాత ఇందిరాగాంధీగారు, ఆ తరువాత రాజీవ్‌గాంధీగారు ఒకే కుటుంబంలో ముగ్గురు వ్యక్తులు ప్రధాన మంత్రులుగా చేశారు. అతి పెద్ద ప్రజా స్వామ్యం అయిన దేశం ఈ భారత దేశం ప్రజాస్వామ్యం మూడు పువ్వులు, ఆరు కాయలుగా ఒకే కుటుంబానికి సంబంధించిన వ్యక్తులు ముగ్గురు ప్రధాన మంత్రులుగా చేశారు. అదే నెహ్రూగారి కుటుంబంలోవున్న గొప్పదనం. వారు భారతదేశానికి చేసిన సేవ విశిష్టమైనది. అలాంటి కుటుంబంలోని ముగ్గురు వ్యక్తులను పొట్టన పెట్టుకున్న ఈ భారతదేశంలో మనం వున్నందుకు ఒకవిధంగా బాధపడవలసిన అవసరం వున్నది. ఈ సందర్భంలో దివంగత రాజీవ్‌గాంధీ కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తూ వారు ఆయురారోగ్యాలతో చిరకాలం వుండాలని కోరుకుంటూ, రాజీవ్‌గాంధీ ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి ఈటి విజయలక్ష్మి (విశాఖపట్నం-1):- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ రెండు విషయములు మనవి చేయదలచుకున్నాను. మా అదృష్టమో, దురదృష్టమో తెలియడం లేదు కానీ ఆయన మా నియోజక వర్గం పర్యటనలో ప్రతి వీధి, వీధి తిరిగి ప్రతి ఒక్కరిని కలిసి, రుమాళ్లు అందిస్తూ వెళ్లడం మరువలేని సంఘటన. ఇలా ఏ ఒక్క నియోజకవర్గంలోను తిరిగి వుండరనుకుంటాను.

ఆ ఆనందం నుంచి ఇంకా మేము కోలుకోక ముందే ఆయన హత్యకు గురి కాబడ్డారనే వార్త వినగానే ఇది మా దురదృష్టం అనుకున్నాము. ఆ దురదృష్టమొక్కటే మాకు మిగిలింది. మా ప్రజల తరఫునుండి, మా తరఫునుండి శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

-

నరసరావు జీ.ఎం.సి.గడ్డం (మధ్యలో) :- జనాబ్ డిప్టీ స్పీకర్ సాహబ్ ఆజ్ జో రెజల్యూషన్ మఖ్‌బూల్ మంత్రీ కీ తరఫ్ సే పేష్ కియా గయా హై మై ఉస్కీ తాయీద్ కరతా హూఁ. రాజీవ్ గాంధీ కీ మౌత్ కీ బాత్ ఆతీ హై మై భగవాన్ సే ప్రార్థనా కరతా హూఁ కి ఉనకీ ఆత్మా కో శాంతి మిలే ఔర్ ఉనకే ఖాందాన్ కో సబ్ర్ దే. దేశ్ కో ఐసే లీడర్ మిలతే హైఁ, నేతా మిలతే హైఁ వో మిలతే హీ రహేంగే మగర్ జో అచ్ఛే నేతా ఔర్ దేశ్ కీ సేవా కరనే వాలే నేతా బహుత్ హీ కమ్ మిలతే హైఁ. మైఁ కోయీ పార్టీ కీ బాత్ నహీఁ కర్ రహా హూఁ. కాంగ్రెస్ పార్టీ కీ నహీఁ బల్కి ఔర్ భీ దూసరీ పార్టీయోఁ మేఁ భీ అచ్ఛే లీడర్స్ బహుత్ హీ కమ్ మిలతే హైఁ. హమారే దేశ్ కే సబ్ హీ భాఈయోఁ కీ బదకిస్మతీ సమఝతా హూఁ కి జో ఐసా అచ్ఛా నేతా హమ్ సే జుదా హో గయా. వో నేతా హమారే దేశ్ కో ఔర్ ఉఠానా చాహతే థే, దేశ్ కీ తరక్కీ చాహతే థే, దేశ్ కా ముఖ్ ఔర్ ఉంచా కరనా చాహతే థే. దేశ్ కీ షాన్ ఔర్ ఇజ్జత్ కో సారీ దునియా మేఁ బఢ్‌ఆనా చాహతే థే. ఐసా నేతా మిలనా హమేఁ బహుత్ హీ ముష్కిల్ హై. ఐసా నేతా హమ్ కో మిలతే హైఁ కభీ కభీ, సదియోఁ కే బాద్ కఈ సాలోఁ కే బాద్ హమేఁ ఐసా అచ్ఛా నేతా నసీబ్ హోతా హై. యే హమారీ బడీ హీ బదకిస్మతీ కీ బాత్ హై కి హమ్ ఐసే నేతా కో ఖో బైఠే. జో దేశ్ కో ఉఠానా చాహతే థే వో ఉఠాయే బగైర్ ఇస్ కా మఖ్‌సద్ పూరా కియే బగైర్ వో చలే గయే లేకిన్ ఉన్హోంనే జో కామ్ ఔర్ ఔ దేశ్ ఛోడ్ కర్ గయే హమేఁ పూరా కరనా చాహియే. బడీ అఫ్సోస్ కీ బాత్ హై కి దేశ్ కో బర్‌బాద్ కరనే వాలే మిలతే హైఁ లేకిన్ దేశ్ మేఁ సమాజ్ కీ ఫలాహ్ ఔర్ బహబూదీ కే లియే అప్నే ఆప్ కో మిటానే వాలే తీర్ జైసా కామ్ కరనే వాలే నేతా నహీఁ మిలతే. రాజీవ్ జీ కా నామ్ హమేషా కాయమ్ రహేగా. ఉన్ కే ఖాందాన్ పర్ హమ్ ఫఖ్ర్ కర్ సకతే హైఁ. దునియా మేఁ ఉనకే ఖాందాన్ కా నామ్ రోషన్ రహేగా నెహ్రూ ఖాందాన్ సే లగాతార్ తీన్ లోగ్ నెహ్రూ, ఇందిరా గాంధీ ఔర్ రాజీవ్ గాంధీ జైసే కాయమ్ హమేఁ ఏక్ హీ ఘర్ సే మిలే హైఁ. రాజీవ్ జీ కా నామ్ హమేషా అమర్ రహేగా. దునియా మేఁ జబ్ తక్ సూరజ్ ఔర్ చాంద్ రహేగా జబ్ తక్ రాజీవ్ గాంధీ కా నామ్ అమర్ రహేగా. రాజీవ్ జీ కా జో అధూరా మఖ్‌సద్ ఔర్ సప్నా థా దేశ్ కో ఉఠానే కా. ఉస్ మఖ్‌సద్ కో పూరా కరనే కే లియే మై ఈమాందారీ కే సాథ్ పూరా కరనే కా ఎహ్‌సాస్ కరతా హూఁ. ధన్యవాద్.

శ్రీమతి జి. అరుణ (వందగిరి):- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన 4. శ్రీ రాజీవ్‌గాంధీ సంతాప తీర్మానాన్ని హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. ముఖ్య సామయిన, నమ్మలేని విషయం ఏమిటంటే, రాజీవ్‌గాంధీగారిని హత్య చేసినది ఒక స్త్రీ అనే విషయం స్త్రీజాతి యావత్తుకు అవమానకరమయిన విషయం. మే, 21వ తేదీ రాత్రి 11.00 గంటలకు శ్రీ రాజీవ్‌గాంధీ చనిపోయారు అనే వార్త నేను నిజంగా నమ్మలేక పోయాను. సీరియస్‌గా ఎలక్షన్లు జరిగే టైమ్‌లో, ఎలక్షన్ గురించి నియోజకవర్గం అంతా తిరిగి వచ్చిన సమయంలో, 11.00 గంటలకు, రాత్రి, రాజీవ్‌గాంధీగారు చనిపోయారనే వార్త వినవలసి వచ్చింది. వారు నన్ను స్కూల్ స్కేల్ ఇండస్ట్రీలో కానివ్వండి, అగ్రికల్చర్ ఎక్స్‌పోర్ట్‌లో కానివ్వండి ఇంకా యితర సంస్థలలో కూడా మెంబర్‌గా చేయించి నాకు రాజకీయంగా చాలా మంచి చేయూతనిచ్చారు. అలాగే నేషనల్ బోర్డ్ కమిటీ మెంబర్‌గా

పైనుండి, నన్ను పిలిపించి ఇటువంటి సంస్థలలో మీకు స్థానం ఉండడంవల్ల మీరు ఫీల్డ్ లో చాలా చురుగ్గా పనిచేయడానికి అవకాశం ఉంటుంది కాబట్టి వచ్చినప్పుడు నన్ను తప్పకుండా కలవమని చెప్పి నన్ను ఎంతో ఉత్సాహపరిచారు అని చెప్పడానికి సంతోషంగా ఉంది, బాధాకరంగా కూడా ఉంది. నేను ఈరోజు ఈ శాసనసభలో ఉండగలిగాను అంటే అది శ్రీ రాజీవ్ గాంధీగారు యిచ్చిన ఆశీర్వాదమే. నేను ఎం.పి.గా పోటీ చేయాలన్నప్పుడు, నియోజకవర్గం అంతా తిరిగి పనిచేయమని ఆయన చెప్పారు. కొత్త పాలసీ తీసుకొని, కొత్తవారిని ఎం.ఎల్.ఎ.లుగా చేయమని చెప్పింది రాజీవ్‌గాంధీగారే. వారు యిచ్చిన ఆశీర్వాదంతోనే మేము ఎలక్షన్‌లో పోటీచేసి కష్టపడి గెలిచాము. నా నియోజకవర్గంలో 43 బూత్‌లలో రిగ్గింగ్ జరిగినప్పుడు నాకు న్యాయం జరగాలని నేను రోడ్డుమీద కూర్చొని నిరాహారదీక్ష చేసినప్పుడు, ఫీల్డ్‌కి వర్తమానం పంపగా బూత్‌లలో కొన్నయినా యిచ్చేవరకూ లేవవద్దని ధైర్యం చెప్పినవారు రాజీవ్‌గాంధీ. దేశ భవిష్యత్తును ఎంతో పురోగతిలో నడిపించగలిగినవారు శ్రీ రాజీవ్‌గాంధీ అని నా నమ్మకం. వారు లేని ఈ రాజకీయాల్లో ఎందుకు పనిచేయాలి అనే ఒక విధమయిన నిరాసక్తత నాకు కలగడం సంభవించింది. రాజీవ్‌గాంధీ లేకపోతే కాంగ్రెస్‌ను లేకుండా చేయవచ్చు అనే ఉద్దేశ్యంతో వారిని చంపడం జరిగింది కాబట్టి ఆయన ఉద్దేశ్యాలను, ఆయన ఆశయాలను మనం అందరం తప్పనిసరిగా పాటించాలి అనే ఉద్దేశ్యంతో తిరిగి మరల నేను ఎలక్షన్‌లో పనిచేయడం జరిగింది. స్త్రీలు ఆయన దగ్గరకు వెళితే వారిని ఎంతో గౌరవంగా మర్యాదగా చూచి మాట్లాడేవారు. 10 మందిలో ఉన్నా నన్ను గుర్తించి అరుణా అని పిలిచేవారు. అటువంటి నాయకుడు ఈనాడు మనముందు లేరు అనుకుంటే చాలా బాధగా అనిపిస్తున్నది. ఆయన సుందరమయిన స్వరూపాన్ని, మంచి చల్లని దేవుడు నవ్వుతున్నట్లు ఉండే ఆయనను మనం ఇక చూడలేము అనే సంగతి ఎంతో బాధ కలిగిస్తున్నది. అటువంటి నాయకుణ్ణి 'పొట్టనబెట్టుకున్న వారికి తగిన శిక్ష విధించాలి. అసలు హత్యలు అంటే ఎన్నో దారుణ హత్యలు చూశాము కానీ, ముక్కచెక్కలుగా పడివున్న ఆయన శరీరం చూస్తే, జయంతి నటరాజన్ ఆయన కాలు ఎక్కడ, చేయి ఎక్కడ, ఆయన వేసుకున్న షూ ఎక్కడ అని గుర్తుపట్టడానికి వెతికిన ఫోటోలు చూశాము. ఈ దేశంలో అందరూకూడా చూశారు. కానీ యిటువంటి వారికి శ్రద్ధాంజలి చెప్పే సమయంలో, ప్రతిపక్షాలు, ముఖ్యంగా తెలుగుదేశం పార్టీవారు జరిపిన ధర్నా చాలా బాధాకరమయిన విషయం. మండూరు విషయంలో అందరూ కూడా బాధపడుతున్నారు. చాలా దారుణమయిన సంఘటనే. కానీ, వాటికి ముందుగా జరిగిన ఈ సంఘటన గురించి మాట్లాడే ముందు, ఒక మహా నాయకునకు శ్రద్ధాంజలి చెప్పేముందు వారు ఆ విధంగా ప్రవర్తించడం చాలా విచారించదగిన విషయం. రాజీవ్‌గాంధీగారికి కండోలెన్స్ చెప్పిన తరువాత వారు మాటాడితే బాగుండేది.

శ్రీ రాజీవ్‌గాంధీగారి కుటుంబానికి, రాహుల్‌గాంధీగారికి, ప్రియాంకగాంధీగారికి, సోనియాగాంధీగారికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ అవకాశం యిచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

20 మహిళా, శిశు సంక్షేమం శాఖామంత్రి (డాక్టరు జి.కుతూహలమ్మ):– అధ్యక్షా, ఈనాడు ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని హృదయపూర్వకంగా బలపరుస్తూ, ఆ దురదృష్టకరమైన సంఘటన జరిగిన దుర్దినాన్ని గురించి యిక్కడ చర్చించుకోవడం విచారకరమని మనవి చేస్తున్నాను. జాతికే కోకాన్ని మిగిల్చిపోయిన ఆ

నాయకుడి గురించి చర్చించుకోవలసి రావడం ఎంత విచారకరమనేది ఆలోచించుకుంటే అసలు మాటలు రావడం లేదు. వారు బడుగు వర్గాల ఆశాజ్యోతి, జీవనజ్యోతి అని అందరము అనుకున్నాము. ఆ ఆశాజ్యోతి యీనాడు మనకు లేకుండా పోయింది. స్వర్గీయ రాజీవ్‌గాంధీగారి వాయములో నెహ్రూగారి శతజయంతి ఉత్సవాలు, అదే విధంగా డాక్టరు అంబేద్కర్‌గారి శతజయంతి ఉత్సవాలు జరిగాయి. నెహ్రూగారి శతజయంతి ఉత్సవాలు జరిగినప్పుడు జవహర్ రోజ్‌గార్ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. మహాత్మాగాంధీగారు కన్న కలలు గ్రామ స్వరాజ్యాన్ని స్థాపించాలని, వారి కలలను నిజం చేయాలని ఆ పథకము ప్రవేశపెట్టడం జరిగింది. అదేవిధంగా అంబేద్కర్‌గారి శతజయంతి ఉత్సవాలు జరిగినప్పుడు సామాజిక న్యాయం వుండాలని ఒక నినాదం ప్రవేశపెట్టుకున్నాము. అదేవిధంగా యువ నాయకుడు రాజీవ్‌గాంధీగారు ప్రధానమంత్రి అయి ఇందిరాగాంధీ శతజయంతి ఉత్సవాలు జరుపుకునే సందర్భములో మహిళా సామాజిక న్యాయం నినాదం ప్రవేశపెట్టబడాలని జాతి అంతా ఎదురు చూస్తున్న సందర్భములో యీనాడు ఆ దుర్దినాన్ని తలచుకుంటే ఎంతో బాధాకరముగా ఉంటుంది. వారులేని సమాజములో యీనాడు జీవిస్తున్నందుకు ఎంతో దు:ఖిస్తూ వారి మరణానికి నివాళులు అర్పిస్తూ, వారికి ఆత్మశాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

కోర్టులు, న్యాయశాఖ మంత్రి (శ్రీ డి కె. సమరసింహారెడ్డి).– అధ్యక్షా, ఈరోజు మన జాతి యొక్క ఒక అణిముత్యాన్ని మనము పోగొట్టుకున్నాము. భారతరత్నగా పోస్థ్ముస్‌గా ఎవారుడ పొందిన ఆ కుటుంబం మొత్తం, దేశము మొత్తానికి చేసిన త్యాగాలు ఒక్కొక్కటి లెక్క పెడితే ఎన్నో లెక్క పెట్టడానికి వీలు లేనటువంటి త్యాగాలను ఆ కుటుంబం నుండి వచ్చినటువంటి వారు చేశారు. ప్రియతమ నాయకుడు రాజీవ్‌గాంధీగారు భారత ప్రధానిగా ఎంత కాలము పరిపాలించారు, ఏ విధంగా పరిపాలించారు, ఏ పద్ధతిలో అడ్మినిస్ట్రేషనును టోనప్ చేశారు, ఏ పద్ధతిలో అలీన ఉద్యమములో భారత జాతికి, భారత దేశానికి ఒక ప్రత్యేకతను సంపాదించారు, ప్రపంచ వ్యాప్తిగా అలీన ఉద్యమ నాయకుడిగా ఏ దేశము ఏగినా, ప్రధానిగా గాని ప్రధానిగా కాకుండా గాని, వారు ఏ విధమైనటువంటి గౌరవ మర్యాదలను పొందారనేది ఒకసారి ఆలోచించుకుంటే ఎటువంటి మహా నాయకుడిని పోగొట్టుకున్నామో జ్ఞాపకం చేసుకుంటే మనందరి మనస్సులు ఎంత కలివిడిగా ఉన్నాయో చెప్పవలసిన అవసరం లేదు. వారు పరిపాలించిన కాలములో ఒక అడ్మినిస్ట్రేటర్‌గా వారు ఏ పద్ధతిలో అధికారం యంత్రాంగాన్ని నిర్వహించారు అనే దానికి ఒక ఉదాహరణ తీసుకోండి. ఎవరికైనా అభిప్రాయభేదాలు ఉంటే వుండవచ్చు. కాని శ్రీలంకలో తమిళులను ఊచకోత కోయడానికి ఒక పథకము ప్రకారం ఒక పద్ధతి ప్రకారము కార్యక్రమం సిద్ధం అయితే దానిని ఎదుర్కోవడానికి వారు చూపిన ధైర్యం, స్టేట్‌మ్యాన్‌షిప్, ధైర్యం ఎలాంటివో చూస్తే అర్థం అవుతుంది. అప్పటికప్పుడు ఐ.పి.కె.ఎఫ్.ను అక్కడికి పంపించి కొన్ని వందల కోట్ల ఖర్చు అయినా ఫర్వాలేదని, యీ జాతికి చెందిన పౌరులను కాపాడితీరాలని వారు తీసుకున్న కార్యక్రమమునకు ప్రపంచ వ్యాపితంగా వారు అభినందనలు పొందారు అటువంటి గొప్ప నాయకుడు, స్టేట్స్‌మన్, అడ్మినిస్ట్రేటర్ యీనాడు మనకు లేడంటే ఎంతో

వ్యథ, బాధ కలుగుతున్నది. వారి దుర్మరణం గురించి, వారి కుటుంబానికి సంబంధించిన విపత్తు గురించి ఎన్ని మాటలు చెప్పినా, ఏ విధంగా చెప్పినా మనము అయితే ఆ లోటును తీర్చలేము. జాతికే గొప్ప నాయకుడు అయినటువంటి వారు యీనాడు మనకు లేడు. ఆ నాయకుడికి నివాళులు అర్పిస్తూ, భగవంతుడు వారి ఆత్మకు శాంతి ప్రసాదించాలని కోరుతూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని హృదయపూర్వకంగా బలపరుస్తూ వారి కుటుంబ సభ్యులకు నా సానుభూతిని తెలియజేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అమరజీవి రాజీవ్‌గాంధీగారి పట్ల గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రతిపక్ష సభ్యులు, అధికారపక్ష సభ్యులు అందరు వ్యక్తము చేసినటువంటి అభిప్రాయాలతో పూర్తిగా ఏకీభవిస్తూ రాజీవ్‌గాంధీగారి ఆత్మ శాంతికి మనందరము నిలబడి రెండు నిమిషాలు మౌనం పాటించాలని ప్రార్థిస్తున్నాను.

(గౌరవ సభ్యులందరు లేచి నిలబడి రెండు నిమిషములు మౌనం పాటించిరి)

(2) ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభ్యుడు శ్రీ ఎస్. చెన్నారెడ్డి మృతి పట్ల సంతాపము

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, ఈ సభలో సభ్యుడు శ్రీ ఎస్. చెన్నారెడ్డిగారి మరణానికి యీ సభవారు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియపరుస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

పెనుగొండ శాసనసభ నియోజకవర్గము నుండి 89లో శాసనసభ్యుడుగా ఎన్నిక అయినా చెన్నారెడ్డిగారు తీవ్రవాదుల చేతుల్లో మే, 7వ తేదీనాడు హతం అవడం శోచనీయం. వారి మరణం అనంతపురం జిల్లాకేగాక రాష్ట్రానికి కూడ లోటు అనడంలో సందేహం లేదు. 1970 నుండి 81 వరకు పెనుగొండ పంచాయతీ సమితి అధ్యక్షుడిగా ఆ తరువాత శాసనసభ్యుడుగా ఆయన తన నియోజకవర్గం అభివృద్ధి కొరకు ఎంతో కృషి చేశారు. వారు 54 సంవత్సరాల వయస్సు గలవారు. నాకు బాగా తెలుసు. వారు సౌమ్యుడు, పెద్దమనిషి. తన నియోజకవర్గం గురించి ఎప్పుడూ సమస్యలతో సతమతమవుతున్న వ్యక్తి యీ రోజు మనలో లేడని చెప్పడానికి బాధగా వుంది. వారి మరణానికి యీ సభ ప్రగాఢ సంతాపాన్ని తెలియపరుస్తూ వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తున్నదని మనవి చేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ముఖ్యమంత్రిగారు వ్యక్తపరిచిన అభిప్రాయాలతో నేను పూర్తిగా ఏకీభవిస్తూ, యీ తీర్మానాన్ని ఆమోదిస్తూ, వారి మరణానికి సంతాప సూచకంగా మనము రెండు నిమిషాలు మౌనం పాటించాలని కోరుతున్నాను.

(గౌరవ సభ్యులందరు లేచి నిలబడి రెండు నిమిషములు మౌనం పాటించిరి)

(3) ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభ్యుడు శ్రీ బి. శేఖర్‌రెడ్డి మృతిపట్ల సంతాపము

30 శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యులు శ్రీ బి. శేఖర్ రెడ్డిగారి మృతిపట్ల ఈ సభవారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చుతూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు.

1989వ సంవత్సరంలో ఆళ్లగడ్డ శాసనసభా స్థానంనుండి ఎన్నికయిన శ్రీ భూమా శేఖర్‌రెడ్డిగారు తీవ్రమయిన గుండెనొప్పితో జూన్, 6వ తేదీన మరణించారు. 36 సంవత్సరాల వయస్సులోనే వారు మృతిచెందడం చాలా విచారకరమయిన విషయం. రాజకీయ నాయకుడుగానే కాకుండా సినీ నిర్మాతగా, ఫిలిం డిస్ట్రిబ్యూటర్‌గా, కర్నూలు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షునిగా వీరు పనిచేశారు. వీరి మృతిపట్ల ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చుతూ వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఆమోదిస్తూ సంతాపాన్ని తెలియజేయడానికి 2 నిముషాలు మౌనం పాటిద్దాము.

(సభ్యులందరూ 2 నిముషాల పాటు మౌనం పాటించారు)

(4) ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యుడు శ్రీ పి. రంగారెడ్డి మృతిపట్ల సంతాపము

శ్రీ ఎన్. జనార్దనరెడ్డి:– ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు, మాజీ పి.సి.సి. అధ్యక్షులు, ఈ సభకు అధ్యక్షులుగా పనిచేసిన శ్రీ పి. రంగారెడ్డిగారి మరణం పట్ల ఈ సభ తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చుతూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీ రంగారెడ్డిగారు రాజకీయాలలో ప్రముఖపాత్ర వహించారు. 1952వ సంవత్సరంలో గిద్దలూరు అసెంబ్లీ నియోజకవర్గంనుండి మద్రాసు శాసనసభకు ఎన్నికయ్యారు. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత వీరు విధాన పరిషత్ అధ్యక్షులుగా కూడా పనిచేశారు. 1972, 1985లోనూ తిరిగి గిద్దలూరు అసెంబ్లీస్థానం నుండి ఎన్నికయ్యారు. శాసనసభాపతిగా, రాష్ట్రమంత్రిగా వీరు ఎంతో సమర్థవంతంగా పనిచేశారు. 73 సంవత్సరాల వయసుగల శ్రీ రంగారెడ్డిగారు జూన్, 1వ తేదీన మృతిచెందారు. వీరి మరణం రాష్ట్రానికి పెద్ద లోటు. వీరి మృతిపట్ల సంతాపాన్ని వెలిబుచ్చుతూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానంతో ఏకీభవిస్తూ, వారి ఆత్మశాంతికి సభ్యులందరూ లేచి నిలబడి 2 నిముషాలు మౌనం పాటిద్దాము.

(గౌ. సభ్యులందరూ లేచి నిలబడి 2 నిముషాలు మౌనం పాటించారు)

(5) ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యుడు శ్రీ ఐ. లింగయ్య మృతిపట్ల సంతాపము

శ్రీ ఎన్. జనార్దనరెడ్డి:– ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు శ్రీ ఐర్నేని లింగయ్యగారి మరణంపట్ల ఈ సభ తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చుతూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నారు. 1978లో దొమ్మాట నియోజకవర్గం నుండి ఎన్నికయిన వీరు వెనుకబడిన వర్గాల ప్రముఖ నాయకులు. వీరు 58 నుండి 72 వరకు విధాన పరిషత్ సభ్యులుగా వున్నారు. రాష్ట్ర శాసనసభకు డెప్యూటీ స్పీకర్‌గా పనిచేశారు. 78 సంవత్సరాల వయస్సుగల వీరు 19, ఏప్రిల్‌న మరణించారు.

(6) ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యుడు శ్రీ వి.వి.కె.డి. సత్యనారాయణరాజు మృతిపట్ల సంతాపము

శ్రీ ఎన్.జనార్ధనరెడ్డి:- ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు శ్రీ వెంకట కనకదుర్గ సత్యనారాయణ రాజుగారి మరణం పట్ల ఈ సభవారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చుతూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నాను. వీరు 83లో అత్తిలి శాసనసభ నియోజకవర్గంనుండి ఎన్నికయ్యారు. తిరిగి అదే నియోజక వర్గం నుండి 1985లో కూడా ఎన్నికయ్యారు. పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా, తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్‌గా వీరు పనిచేశారు. 75 సంవత్సరాల వయస్సుకల వీరు జూన్ నెల 10వ తేదీన మరణించారు.

(7) ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీసభ్యుడు శ్రీ థామస్ చౌదరి మృతిపట్ల సంతాపము

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు శ్రీ ఆర్. థామస్ చౌదరిగారి మరణం పట్ల ఈ సభవారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చుతూ, శోకార్తులైన వారి కుటుంబసభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు.

శ్రీ థామస్ చౌదరిగారు మొట్టమొదటి సారిగా 1983లో డిచ్‌పల్లి నియోజకవర్గం నుండి ఎన్నికయ్యారు. వీరు బలహీనవర్గాల అభివృద్ధికి ఎంతో కృషిచేశారు. ఈ సంవత్సరం జూన్ 18వ తేదీన 43 సంవత్సరాల చిన్న వయసులోనే వీరు అకాల మరణం చెందడం దుర దృష్టకరం.

(8) ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీసభ్యుడు శ్రీ ఎం. కొండల్‌రెడ్డి మృతిపట్ల సంతాపము

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు శ్రీ ఎం. కొండల రెడ్డిగారి మరణంపట్ల ఈ సభవారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చుతూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు.

శ్రీ కొండల్‌రెడ్డిగారు 1972వ సంవత్సరంలో రామాయంపేట అసెంబ్లీ నియోజక వర్గంనుండి ఎన్నికయ్యారు. బలహీనవర్గాల అభ్యున్నతికి రెడ్డిగారు ఎంతో కృషిచేశారు. 74 సంవత్సరాల వయసుగల వీరు జూలై, 29వ తేదీన మరణించడం విచారకరం.

(9) ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీసభ్యుడు శ్రీ ఆర్. రామచంద్రగౌడ్ మృతిపట్ల సంతాపము

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు శ్రీ ఆర్. రామచంద్ర గౌడ్‌గారి మరణంపట్ల ఈ సభవారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చుతూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు.

శ్రీ గౌడ్‌గారు 1967లో గుత్తి నియోజకవర్గం నుండి ఎన్నికయ్యారు. గుంతకల్ పురపాలక సంఘ అధ్యక్షునిగా పనిచేసి సమర్థవంతమైన నాయకుడుగా వీరు

తెచ్చుకున్నారు. 76 సంవత్సరాల వయస్సుగల శ్రీ గౌడ్‌గారు ఏప్రిల్ 20వ తేదీన మరణించారు.

వెన ఉదహరించిన పెద్దలకు సంతాపాన్ని తెలియజేయాలని మనవి చేస్తున్నాను

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన మాజీ శాసన సభ్యుల సంతాపతీర్మానాలతో ఏకీభవిస్తూ, మాజీ శాసనసభ్యుల ఆత్మశాంతికి 2-నిముషాలు మౌనం పాటించవలసిందిగా కోరుతున్నాను.

(సభ్యులందరూ లేచి నిలబడి 2 నిముషాలు మౌనం పాటించారు)

(10) గుంటూరు జిల్లా చుండూరులో అనేకమందిని చంపడంపట్ల సంతాపము

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి.- అధ్యక్షా, చుండూరులో ఇటీవల జరిగిన ఘోరకలిలో మరణించిన వారికి ఈసభ తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నది. చుండూరులో జరిగిన దారుణహత్యలు సభ్యసమాజానికి అవమానకరం, మానవతకే మాయనిమచ్చ. ఇటువంటి పరిస్థితిలో సామరస్యం, సుహృద్భావం నెలకొల్పవలసిన బాధ్యత మన అందరిమీద ఉన్నది. ఇది మనం అందరం కలసికట్టుగా చేయవలసిన కృషి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఆమోదిస్తూ, మృతులకు ఆత్మశాంతికి 2 నిముషాలు మౌనం పాటిద్దాము.

(గౌ. సభ్యులు లేచి నిలబడి మౌనము పాటించారు)

(సభ తిరిగి సోమవారం ఉదయం 8.30 గంటలకు (19.8 1991) సమావేశమగుటకుగాను వాయిదా పడుతున్నది.

(The House then adjourned at 4.40 P.M. to meet again at 8.30 A.M. on Monday, the 19th August, 1991).

పేజి · నెం

(7) ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీసభ్యుడు .. 34
శ్రీ ధామస్‌సోదరి మృతిపట్ల సంతాపము.

(8) ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యుడు .. 34
శ్రీ ఎం. కొండల్‌రెడ్డి మృతిపట్ల సంతాపము.

(9) ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీసభ్యుడు .. 34
శ్రీ ఆర్. రామచంద్రగౌడ్ మృతిపట్ల
సంతాపము.

(10) గుంటూరు జిల్లా, చుండూరులో .. 35
అనేకమందిని విషాదకరంగా చంపడం పట్ల
సంతాపము.